1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శుక్రవారం   జనవరి 17, 2025

ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని సర్వే నెంబర్ 111లో ఆక్రమితకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు బత్తిని రాజేందర్ కోరారు. గురువారం ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందజేశారు.



ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ పట్టణా నికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్‌జీవోస్ కాలనీలోని సర్వే నెంబర్ 111లో 4ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఇంటితో పాటు కర్రకోత మిల్లు ఏర్పాటు చేసి ప్రహరి గోడ నిర్మాణం చేశాడని తెలిపారు. మల్లంపెల్లి రోడ్‌లోని రాజుపేట ఏజన్సీ గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా సత్యం ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేసి నిర్వహిస్తున్నాడని, ఖానాపురం రోడ్డులో అనుమతి లేకుండా ఫంక్షన్ హాల్‌ను నిర్మించాడన్నారు. వెంటనే ఆ ప్రభుత్వ భూముల ఆక్రమణల స్థలాలపై సర్వే చేసి స్వాధీనం చేసుకోవాలని, అక్రమ కట్టడాలను తొలగించాలని కోరారు.

బాధిత కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్

-రూ.10వేల ఆర్థికసాయం చేసిన పరుపాటి

నవతెలంగాణ-రాయపర్తి

మండల కేంద్రానికి చెందిన జలగం లావణ్య-రవి దంపతుల కుమారుడు అన్వేష్ అనారోగ్యం కారణంగా హన్మకొండలోని ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు.



బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి నామమాత్రంగానే ఉండడంతో సహాయం కోరుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రాయపర్తి మండలంలో సబ్బండ వర్గాలకు అండగా నిలిచే ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి వెంటనే స్పందించి గురువారం పదివేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అనారోగ్య పాలైన అన్వేష్ ఆరోగ్యం అతి త్వరలో కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం చేసిన శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించి ఓదార్చారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని బీఆర్ఎస్ కార్యకర్త పొట్లపల్లి శ్రీరాములు తల్లి పొట్లపల్లి.పూలమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.



విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదే గ్రామంలో వడిచెర్ల లక్ష్మి కాంత, లైశెట్టి రాజ్‌కుమార్‌లు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తుల్ల కుమార స్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ సర్పంచ్ పెంచాల కుమార స్వామి మాజీ మార్కెట్ డైరెక్టర్ బొచ్చు జ్యోతి పార్టీ గ్రామ నాయకులు వేణుగోపాల్, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక భవన పునర్నిర్మాణం కోసం సీఎంకు పోస్ట్‌కార్డులు

నవతెలంగాణ కాశిబుగ్గ

ఆజంజాహి మిల్లు కార్మిక భవన పునర్నిర్మాణం కోసం గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పోస్టు కార్డులు పంపించారు. కాశిబుగ్గలోని ఆజాహి మిల్లు కార్మిక భవన స్థలంలో గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రచయిత ప్రొఫెసర్ రామచంద్రమౌళి మాట్లాడుతూ ఆజంజాహి మిల్లు కార్మిక భవనాన్ని కూల్చివేయడని తీవ్రంగా ఖండించారు.



భవనం కూల్చిన స్థలంలోని నూతన కార్మిక భవనాన్ని నిర్మించాలన్నారు. వరంగల్ నగర మాజీ మేయర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.10కోట్లు కేటాయించి నూతన కార్మిక భవనాన్ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో 'మానాన్న కార్మికుడు' కన్వీనర్ ఆకేన వెంకటేశ్వర్లు చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమళ్ల లక్ష్మణ్, బీజేపీ సీనియర్ నాయకుడు సముద్రాల పరమేశ్వర్ఆ ఆజంజహి మిల్లు కార్మిక కుటుంబ సభ్యులు గంజి సాంబయ్య, గుత్తికొండ రవి, నగేష్, చిమ్మని గోపి, అజయ్, బొప్పరాతి రమేష్, రామ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

పథకాల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

డీపీఓగా కల్పన

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రథమ ప్రాధాన్యత గల పథకాల సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని డీపీఓ కల్పన సూచించారు. మండల కేంద్రంలో గురువారం ప్రభుత్వ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలపై జరుగుతున్న సర్వేను ఆమె పరిశీలించారు.



ఈ సందర్భంగా సర్వేను పకడిబందీగా నిర్వహించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత గల పథకాలను అందేలా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ నాయక్ ,ఏవో ప్రశాంత్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఆర్ఐ కస్నా నాయక్,పంచాయతీ కార్యదర్శి రఘు, ఏఈఓలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన నీరటి రాములు అనారోగ్యం కారణంగా మరణించగా గురువారం మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, నాయకులు రంగు కుమార్, చింతల శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, రంగు కుమార్, (ఫర్టిలైజర్) చింతపట్ల సునిల్‌రావు, నీరటి వెంకన్న, నీరటి సంపత్, అంబటి కుమార్, పిట్టల రాజు, తుంగ వీరాస్వామి, యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల పొలంబాట

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని కొండాపురంలో విద్యుత్ అధికారులు విద్యుత్ శాఖ-పొలంబాట కార్యక్రమం గురువారం నిర్వహించి గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. గ్రామంలో లో వోల్టేజీ సమస్యతో రైతులు మోటర్లు కాలిపోయి ఇబ్బందులు పడుతున్నామన్న విషయాన్ని తెలుపగా ఎమ్మెల్యే చొరవ తీసుకొని విద్యుత్ అధికారులకు సంప్రదించి వెంటనే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను లో వోల్టేజీ, విద్యుత్ లూజ్ కనెక్షన్లు, అధిక సామర్థ్యం కలిగిన ట్రాన్స్ఫార్మర్లు, కొత్త విద్యుత్ కనెక్షన్లు పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు.



విద్యుత్ శాఖ ఏడిఈ లక్ష్మయ్య, డిఈ తిరుపతి, ఏఈ హరిబాబు రైతులతో మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని, ఎమ్మెల్యే సహకారంతో నూతనంగా నిర్మించబోయే సబ్‌స్టేషన్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, గ్రామ అధ్యక్షుడు కొండ నారాయణ, మాజీ ఎంపీటీసీ జిల్లా మునీందర్, లైన్ ఇన్స్పెక్టర్ సాగర్, ఏఎల్ఎం రమేష్, విద్యుత్ సిబ్బంది, పార్టీ నాయకులు కష్ణ, సురేష్, అశోక్, వెంకటేశ్వర్లు, పాషా పాల్గొన్నారు.

మత్తడి పోస్తున్న వెంకటపాలెం చెరువు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని వెంకటపాలెం చెరువు నిండుకుండల మారి మత్తడి పోస్తుండడంతో చెరువు ఆయకట్టు రైతులు గురువారం సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా వెంకటపాలెం చెరువులోకి నీటిని వదిలిన అధికారులు వెంకటపాలెం చెరువు నుండి వాగు ద్వారా వందల ఎకరాల పైగా సాగుకు నీరు అందించడంతో యాసింగు పంటలకు నీటి కొరత లేదని చెరువు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.



ఇటీవల కాలంలో ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తు పనులు, కాలువ పూటీకా మట్టిని చేసి రైతులకు యాసింగి పంట చివరి వరకు అందించే విధంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవ తీసుకొని నీటి విడుదలకు సహకరించాలని ఆయకట్టు రైతులు కోరారు.

క్రీడలు యువతలో ఐక్యతను పెంపొందిస్తాయి

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
క్రీడా విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-నర్సంపేట

క్రీడలు శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. దుగ్గొండి మండలం నాచినపెల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13,14,15న క్రీడోత్సవాలు నిర్వహించారు. పుచ్చకాయల నర్సింహారెడ్డి అధ్యక్షతన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించడం అభినందనీ యమన్నారు. క్రీడీలకు సంబంధించి మ్యాట్ కొనుగోలు చేసి నర్సంపేట మినీ స్టేడియానికి అప్పగిస్తామన్నారు. ఎక్కడ క్రీడలు నిర్వహించినా ఈ మ్యాట్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. నాచినపెల్లి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న పాఠశాల గదులను తొలగించి క్రీడా స్థలాన్ని విశాలంగా మారుస్తామన్నారు. గిర్నిబావి నుంచి పొనకల్లు వరకు ఏడు మీటర్ల వెడల్పుతో బీటీ రోడ్డు ఈ వర్షకాలం లోపే



పనులను పూర్తి చేయిస్తామని చెప్పారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ ఆట పాట మనిషి జీవితంలో భాగమన్నారు. క్రీడలు ఐక్యతను పెంపొంది స్తాయన్నారు. ఇందుకోసమే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రతియేటా నిర్వహిస్తున్నామని తెలిపారు. పాలకులు సరైన క్రీడా విధానం తీసుకరాకపోవడం వల్ల ఒలంపిక్‌లో దేశం చాలా వెనకబడిందన్నారు. జనాభాలో మొదటి స్థానంలో ఉన్న దేశం క్రీడలలో మాత్రం అట్టడుగు స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పుచ్చకాయల చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పుచ్చకాయల భాస్కర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్‌రెడ్డి, రాంబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ.అబ్బుల్‌ఖాన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయ కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు చల్ల నర్సింహారెడ్డి, క్రీడా నిర్వహణ కమిటీ కన్వీనర్, కోకన్వీనర్ పొన్నం రాజు, బోళ్ల శ్రీకాంత్, రామాలయ కమిటీ అధ్యక్షులు చెన్నూరు కిరణ్ రెడ్డి, కొంగర నర్సింహస్వామి, తోకల శ్రీనివాసరెడ్డి, మహేందం రెడ్డి, మాదాసి శ్రీనివాస్, సీఐటీయు నాయకులు రాజేందర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ క్రీడల్లో మొదటి బహుమతి విజేతగా అశోక్ నగర్ జట్టు నిలువగా ద్వితీయ బహుమతి అశోక్ నగర్ బీటీమ్, మూడో బహుమతి నాచినపెల్లి, నాలుగో బహుమతి ఉప్పరపల్లి, వాలిబాల్ క్రీడల్లో రంగాపూర్ జట్టు నిలువగా, ద్వితీయ బహుమతి గిర్నిబావి, సెటిల్ క్రీడల్లో నర్సంపేట జట్టు మొదటి బహుమతి, చెన్నారావుపేట జట్టు ద్వితీయ బహుమతిని గెలుచుకోగా వారికి బహుమతులను ప్రధానం చేశారు.

'పెద్ది' తెచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పట్టణాభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన నిధులతోనే పట్టణాభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని రైతు సమన్వయ సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు రూ.40కోట్ల టీయుఎఫ్ఐడీసీ నిధులను మంజూరు తీసుకొచ్చారని తెలిపారు. మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రిని ఈ ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. రంగయ్య చెరువు, పాకాలకు గోదావరి జలాలను తీసుకొచ్చారని, నియోజకవర్గంలోని గొలుసుకట్టు చెరువులకు ఎస్సారెస్పీ కాల్వలను అనుసంధానం చేసి నింపడం వల్ల ఉగాది రోజు మత్తళ్లు పడి రెండు



పంటలు విస్తారంగా సాగైయ్యాయని గుర్తు చేశారు. మున్సిపల్ వైఎస్ చైర్మన్ మునిగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ టీయుఎఫ్ఐడీసీ నిధులను పట్టణంలోని అన్ని వార్డులకు సమానంగా కేటాయించి అభివృద్ధి పనులను మంజూరు చేయించారన్నారు. ఇప్పటి ఎమ్మెల్యే 1వ వార్డు నుంచి 9వార్డు వరకు రూ.16 కోట్ల నిధులను రద్దు చేయించి వ్యక్తిగత స్వార్థంతో దారి మళ్లించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రద్దు చేసిన పనులపై ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, కౌన్సిలర్‌లు రుద్ర మల్లీశ్వరీ ఓంప్రకాష్, నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండీ.పాషా, రాయిడి కీర్తీ దుష్యంత్ రెడ్డి, గందె రజిత చంద్రమౌళి, దేవోజు తిరమల సదానందం, రామసహాయం శ్రీదేవి, బానాల ఇందిరా రాంబాబు, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎర్ఫాన్, వార్డు అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలయ్య, దుగ్యాల రాజు, దొంగల సురేష్, పెరుమండ్ల ప్రభాకర్ రెడ్డి, గుండెబోయిన కోటి, ఆబోతు రాజు యాదవ్, నాయిని వేణు, నరేందర్, రచ్చ రఘు, సాంబయ్య, రాయరాకుల సారంగం, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా యాకూబ్ షావాలి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రముఖ యాత్ర స్థలమైన అన్నారం షరీఫ్ యాకూబ్ షావాలి బాబా ఉర్సు ఉత్సవాలు గురువారం రాత్రి గంధం సమర్పించడంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు యాకూబ్ షావాలిబాబా మజర్(బాబా సమాధి)తో పాటు, సోదరి మహబూబీ మా, గుంషావాలి, బోలె షావాలి, గౌసేపాక్ చిల్లాలను రోజ్ వాటర్ తో గుసుల్ (శుభ్రం) చేయించి, ఆనవాయితీ ప్రకారం దర్గా ముతావలీలు (ముజావర్లు) ఇంటి నుండి గంధంను డప్పు చప్పుళ్ళ, ఫకీరుల విన్యాసాలతో గ్రామ పురవీధుల గుండా



ఊరేగింపుగా తీసుకొచ్చి బాబాకు గంధం, దట్టీలు, పూలచాదర్లు సమర్పించారు. ఊరేగింపు 3గంటల పాటు కొనసాగింది.

పర్వతగిరి పోలీసుల ఆధ్వర్యం లో భారీ బందోబస్తు

ఉర్సు ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు మామునూర్ ఏసిపి తిరుపతి, పర్వతగిరి సిఐ రాజగోపాల్, ఆధ్వర్యంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. వక్ఫ్ బోర్డ్ అధికారులు, సిబ్బంది భక్తులకు వసతి, సదుపాయాలు కల్పించడంలో ముందుండి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ అసిస్టెంట్ సెక్రటరీ అమీర్‌అహమద్, ఇన్స్పెక్టర్ రియాజ్ పాషా, జమీరోద్దిన్, మహబూబ్ పాషా, దర్గాసూపరింటెండెంట్ ముంతాజ్, జూనియర్ దానిష్, దర్గా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్య చెట్లతో పొంచి ఉన్న ప్రమాదం

-పలుమార్లు ప్రమాదాలు జరిగినా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ దర్గా చెరువు కట్ట రోడ్డు మధ్యలో ప్రమాదభరితంగా చెట్లు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం ఇరిగేషన్ డిపార్టుమెంట్ నిధులతో చెరువు కట్టను వెడల్పు చేశారు. వెడల్పు చేసిన కట్టపై తారు పోయకుండానే వదిలేశారు.అయితే అంతకు ముందు



చెరువు కట్ట పొడవునా సైడు భాగంలో మొక్కలు నాటారు. కట్ట వెడల్పు చేసే క్రమంలో కొన్ని చెట్లు పోగా మరికొన్ని చెట్లు అలానే ఉండడంతో... ప్రస్తుతం అవి రోడ్డు మధ్యలో ఉన్నాయి. దీనికి తోడుగా కోతకు గురైన పెద్ద గండితో ప్రమాదాలు జరుగుతున్నాయి. అటుగా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేలలో పలు మార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు సైతం ఉన్నాయి. కాగా గురువారం నుండి ఉర్సు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అందువల్ల ఇక్కడకు రాత్రి వేలలో భక్తులు ఉత్సవాలకు హాజరవుతారు. ఈ క్రమంలో రోడ్డు మధ్యలో ఉన్న చెట్లతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని స్థానికులు వాపోతున్నారు.

డిస్టిక్ ఎర్లీ ఇంటర్నేషనల్ సెంటర్‌లో తనిఖీ

నవతెలంగాణ-వరంగల్

డిస్టిక్ ఎర్లీ ఇంటర్వేషనల్ సెంటర్ ను డిస్ట్రిక్ట్ ఇమి నైజేషన్ అధికారి డాక్టర్ ఐ.ప్రకాష్ గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ ఐ. ప్రకాష్ మాట్లాడుతూ శారీరక మానసిక బుద్ధి మాంద్యం, చెవిటి, మూగ, దంత వ్యాధులపై పలు సూచనలు చేశారు. డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ అందించే పలు సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పలు ఆరోగ్య శిబిరాల ద్వారా కార్యక్రమాలు చేపట్టడం పేద, మధ్య తరగతి మానసిక ఇంట



లెక్చువల్ డిజేబులిటీ గల రోగులకు, ప్రజలకు అందించే సేవలో మరింత ముందు ఉండి మెడికల్ క్యాంపుల ద్వారా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అందించాలని, సిబ్బంది పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ పీడియాట్రిషన్ డాక్టర్.మంజుల నాయక్ ,డెంటల్ సర్జన్ డాక్టర్ శ్రీ లక్ష్మి, డైక్ మేనేజర్ మెరు గు అనిల్ కుమార్, ఫిజియోథెరపిస్ట్ పవన్ కుమార్, సైకాలజిస్ట్ ప్రశాంత్, డెంటల్ టెక్నీషియన్ నూర సంపత్ కుమార్, స్టాఫ్‌నర్స్ హేమ, ఆడియాలజిస్ట్ వనజ, ల్యాబ్ టెక్నీషియన్ మాధవి, స్పెషల్ ఎడ్యు కేటర్ రమేష్, సోషల్ వర్కర్ లావణ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ ప్రతి కూలికి రూ.12వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-నర్సంపేట

గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రతి కూలికి రూ.12వేలు ఇవ్వాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నామాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట మండల ముఖ్య నాయకుల సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ ఆంక్షలతో పేదలకు రూ.12వేలు ఇవ్వకుండా కొర్రీలు విధిస్తుందన్నారు. ఉపాధి కుటుంబాలకు కార్డు ఉందన్నారు. భూమి ఉందని, పనులు చేయలేదని రూ.12వేలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని



విమర్శించారు. అనారోగ్యంతో లేదా అనేక కారణాలతో పని చేయకుంటే వారందరూ ఎలా అనర్హులు అవుతారని ప్రశ్నించారు. ఎన్నికల హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆంక్షలు లేకుండా ఉపాధి హామీ పథకం కార్డు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరికీ రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరములు, నాయకులు మోతె జై పాల్ రెడ్డి,కొమల్ల గోపాల్ రెడ్డి,మోతే పద్మనాభ రెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మంచిక నర్సయ్య, మోటూరి రవి, కోడారి రవి, భూక్యా వీరన్న,కడారి కుమారస్వామి, జర్పుల వీరన్న, కందుల రాజిరెడ్డి, అల్లి రవి, పత్రీ కుమారస్వామి, చుండు ప్రశాంత్, తుత్తూరు రమేష్ ఉన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

- కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ పిలుపు నిచ్చారు. గురువారం గ్రేటర్ వరంగల్ 13వ డివిజన్ ఏకశిలా నగర్‌లో రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను బషీర్ ఆవిష్కరించారు.



అనంతరం బషీర్ మాట్లాడుతూ పేద లకు కార్మికులకు కర్షకులకు అండగా ఉండేది సీపీఐ(కం) పార్టీయేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మేకల లింగయ్య, ఎండి అక్బర్ పాషా, ఎండి ఇస్మాయిల్, వడ్డేపల్లి ఈశ్వర్, మంద వెంకన్న, సుంచు విజయ్, నగేష్, సుంచు శారద, నరసింహ, అర్షం శాంతమ్మ, జిల్లా లక్ష్మీ, మారేపల్లి రమ్య, జన్ను మేరీ, నిర్మల పాల్గొన్నారు.

నేడు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడి రాక

నవతెలంగాణ-వరంగల్

షెడ్యూల్డ్ కులాల పరిరక్షణకు నియమించబ డిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నేడు (శుక్రవారం) వరంగల్ నగరానికి రానున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఎస్సీలకు కల్పించిన హక్కులు, రక్షణ అమలు, బాధితుల కుటుంబానికి చెల్లించే బకాయిలపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం 2గంటలకు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని, తదుపరి మీడియా ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

నేడు నుండి పోలీసు స్పోర్ట్స్ మీట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో వార్షిక గేమ్స్, స్పోర్ట్స్ మీట్ శుక్రవారం ఉదయం హన్మకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభించనున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. మూడ్రోజులపాటు జరిగే ఈ పోలీసు క్రీడల్లో సెంట్రల్ జోన్, వెస్ట్ జోన్, ఈస్ట్ జోన్‌లతోపాటు పోలీసు అనుబంధ విభాగాలు, ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగాలకు పోలీసు క్రీడాకారులు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారని, ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి క్రీడల ముగింపు రోజున బహుమతి ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ విజేతలు వచ్చే నెలలో కరీంనగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోలీసు క్రీడా పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ క్రీడా పోటీలను అత్యధిక సంఖ్యలో ప్రజలు తిలకించి పోలీసు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ క్రీడలను విజయవంతం చేయాల్సిందిగా పోలీసు కమిషనర్ పేర్కొన్నారు.

రేపే నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-వరంగల్

ఆరో తరగతి జవహర్ నవోదయ పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశం కోసం పరీక్ష ను రాసేందుకు వరంగల్ జిల్లాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 28పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని కేటాయించిన పరీక్ష కేంద్రాలలో ఈ నెల 18న ఉదయం 11గంటలలోపు హాజరు కావాలని, 11:30 నుంచి 1:30 వరకు సుమారుగా రెండు గంటల సమయంలో పరీక్ష రాయాల్సి ఉందని తెలిపారు.

18న కార్మిక సంఘాల విలీన సభ

నవతెలంగాణ కాశిబుగ్గ

ఈ నెల 18న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న విప్లవ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ పిలుపు నిచ్చారు. గురువారం కాశి బుగ్గ జంక్షన్‌లో ఐఎఫ్టియు జిల్లా నాయకుడు బండి కుమారస్వామి అధ్యక్షతన విలీనసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా దయాకర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నిర్మాణ పరంగా వేరువేరుగా కొనసాగుతున్న రెండు విప్లవ కార్మిక సంఘాలు విలీనం కావాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. భారతదేశ పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ కార్పొరేట్ విధానాల వల్ల కార్మిక వర్గానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సంస్కరణవాద కార్మిక సంఘాలకు ప్రత్యామ్నయంగా సంఘటిత సమరశీల కార్మిక ఉద్యమాన్ని నిర్మించాల్సిన బాధ్యత విప్లవ కార్మిక సంఘాలకే ఉందన్నారు. ఆ దిశగా జరుగుతున్న విలీన సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు, రాచర్ల బాలరాజు, ఎలకంటి రాజేందర్, బన్న నర్సింగం, గద్దల ప్రభాకర్, సాంబయ్య, కిరణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

19న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళం

నవతెలంగాణ-పర్వతగిరి


తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా వరంగల్ అధికార ప్రతినిధి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు చల్ల వెంకన్న పిలుపు నిచ్చారు. పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయ కత్వంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చేపడుతున్న ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులు కదిలి వచ్చి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల కోశాధికారి గరుగు రాజు, మండల సహాయ కార్యదర్శి ఎండి గఫార్, మండల సంస్కృతిక విభాగం అధ్యక్షురాలు బరిగల విజయ, కత్తుల శ్రీను, బొట్ల మధు, వి రమేష్, హర్షం కుమార్ పాల్గొన్నారు.

అర్హుల వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

అర్హుల వద్దకే ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు.మండల కేంద్రంలో గురువారం అధికారులు పార్టీ నాయకులతో కలిసి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథ కాలు గురించి అధికారులు నిర్వ హిస్తున్న సర్వేలో ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పథకాలపై అధికారులు సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి, వారి వద్దకే ప్రజా సంక్షేమ పథకాలు అందేలా ప్రజా ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి ప్రజల సంక్షేమం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. కొంతమంది ప్రతిపక్ష నాయకులు అమలవుతున్న సంక్షేమ పథకాలు చూసి జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ జే. గంగాధర్ రావు,కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు జూలపల్లి సురేందర్ రావు, బూత్ కన్వీనర్ పోకల శంకర్, జంగ సాంబయ్య, వర్ధినేని పాపారావు,చిర్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగొంతుక 'నవతెలంగాణ' దినపత్రిక

- ఎస్ఐ జక్కుల పరమేశ్వర్



నవతెలంగాణ-శాయంపేట

ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకు వెళుతూ 'నవతెలంగాణ' దినపత్రిక ప్రజాగొంతుకగా నిలుస్తోందని శాయంపేట ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ అన్నారు. గురువారం పోలీస్ స్టేషన్లో 'నవ తెలంగాణ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్' ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ జిల్లా ఇంచార్జి ప్రభాకర్, మండల రిపోర్టర్ బాల్నే శివనాగరాజు, వెంకన్న, లక్ష్మీనారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్ట్ రవికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు చెన్నూరి రవి తండ్రి చెన్నూరి రాజమౌళి రోడ్డు ప్రమాదంలో ఇటీవల మతిచెందగా గురువారం వారి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శించి తన ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, పీసం సురేందర్‌రెడ్డి, జన్ను రవీందర్, ఆరెల్లి వెంకటస్వామి, పుల్లా రవీందర్, శీలం రమేష్, పెద్దమ్మ నర్సిరాములు, మేకల ఆనంద్, వేల్పుల సాంబయ్య, వల్లాల గంగన్న తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించాలి



నవతెలంగాణ-దామెర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందించాలని ఎంపీఓ రంగాచారి అన్నారు.ఈనెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు ప్రతిష్మాత్మకమైన ప్రభుత్వ పథకాలైనటువంటి రైతుభరోసా, కొత్త రేషన్‌కార్డుల మంజూరీ, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసాలో భాగంగా గురువారం మండల కేంద్రంలో రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డుల లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంపత్, పంచాయతీ కార్యదర్శి ఇంజపెల్లి నరేష్, ఏఇఓ జగదీశ్వర్, ఎఫ్ఏ సారంగం, కారోబార్ బొబ్బిలి పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన ఎమ్మెల్యే గండ్ర



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రానికి చెందిన ఎండీ.మైనోద్దీన్ రజియాబేగం దంపతుల కుమార్తె సమ్రున్నిసాఅజీజ్‌పాషా వివాహానికి గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి. నాయకులు బాసాని రవి, చిందం రవి, బాసాని మార్కండేయ, వలుపదాసు వెంకటరమణ, వలీహైదర్, వరదరాజు, తిరుపతి, చిరంజీవిలు పాల్గొన్నారు.

కేయూలో సెమినార్ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో రెండురోజుల జాతీయ సెమినార్ గోడపత్రికను కేయూవీసీ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఫిబ్రవరి 24 - 25 మధ్య "ఇన్నోవాటివ్ టెక్నిక్యూస్‌ఇన్ అనిమల్ బయో టెక్నాలజీ అండ్ ఇమ్యూనాలజీ ఫర్ డిసైజ్ ప్రివెన్షన్ అండ్ మేనేజ్‌మెంట్' అనే అంశం పై నిర్వహిస్తునట్టు జాతీయ సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ అధిపతి ఆచార్య జి.శమిత, ఆచార్య మామిడాల ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయంలో సంప్రోక్షణ



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు 2025 సంవత్సరం జాతర ఉత్సవాల అనంతరం గురువారం సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొదటగా విఘ్నేశ్వరపూజ పుణ్యాహవచనం, సంప్రోక్షణ మహాన్యాసపూర్వక శత రుద్రాభిషేకములు, అన్నపూజ, మహా నివేదన నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాదవితరణ, సమారాదన మహాదాశీర్వచనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆల కార్యనిర్వాహక అధికారి అద్దంకి నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీం దర్, పాతర్లపాటి శ్రీనివాస్, ఐనవోలు మధుకర్‌శర్మ, అర్చకులు నందనం భాను ప్రసాద్‌శర్మ, పాతర్లపాటి నరేష్‌శర్మ, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 2025 సంవత్సరం సంప్రోక్షణ సందర్భంగా శ్రీ స్వామివారికి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన కునూరు గ్రామస్తులు, అర్చకులు సదాశివశర్మ, బ్రాహ్మణపెల్లి మధు శర్మ తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసేది 'నవతెలంగాణ' పత్రిక

- హసన్‌పర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిజాలను నిర్భయంగా రాసేది 'నవతెలంగాణ' దిన పత్రిక అని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చేరాలు అన్నారు. గురువారం హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్‌లో నవతెలంగాణ-2025 సంవత్సర క్యాలెండర్‌ను సీఐ చేరాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై, వాస్తవకథనాలను నిర్భయంగా రాయాలని సూచించారు. ముఖ్యంగా యువత దురలవాట్లకు లోనుకాకుండా సన్మార్గంలో నడిచే ప్రేరణ కలిగే కథనాలు రాసి సమాజ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ దేవేందర్, కానిస్టేబుల్‌లు నవీన్, క్రాంతి, నవతెలంగాణ విలేకరి బాబు, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ తెలంగాణ అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి



నవతెలంగాణ-నయీంనగర్

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్రఅధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం హనుమకొండ జిల్లా ఆఫీస్‌బేరర్స్ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా మూర్తి హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దెభవనాల్లో ఉంటూ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా రూ.7200 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. విద్యార్థులు వారు చదివిన కళాశాలలో చదువు పూర్తయిన తరువాత సర్టిఫికెట్స్ తీసుకుందామంటే, విద్యాసంస్థల యజమానులు స్కాలర్‌షిప్‌లు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యారంగసమస్యలను పరిష్కరించడంలోపూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిదాటినా కూడా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిలేకపోవడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, పరిమళ, జిల్లా సహాయ కార్యదర్శి అనూష తదితరులు పాల్గొన్నారు.

కాలనీల్లో ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- పనులను అసంపూర్తిగా ఉంచితే ఉపేక్షించేది లేదు
- అధికారులతో కలిసి కడిపికొండ బ్రిడ్జి పర్యవేక్షణ



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రతీ కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తానని ప్రజల మౌళిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాల్లో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం అధికారులతో కలిసి కాజీపేటలోని కడిపికొండ బ్రిడ్జి పరిశీలించారు. చాలాఏళ్లగా నిర్మాణం జరిగిన వంతెన మరమ్మత్తులకు కావాల్సిన ప్రణాళికలను అధికారులు వెంటనే సిద్ధం చేయాలన్నారు. మంజూరుచేసిన పనులపై కాంట్రాక్టర్లు అలసత్వం వహించడం పట్ల ఎమ్మెల్యే అసహనం వ్యక్తంచేశారు. కాజీపేటలోని అన్ని డివిజన్లపై ప్రత్యేకదృష్టి ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో బస్తీబాటద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్‌లను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు సయ్యద్ విజయ్‌శ్రీరజాలి, మాజీ కార్పొరేటర్లు అబుబకర్, సుంచు అశోక్, గుంటి కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్, డివిజన్ అధ్యక్షులు అస్గర్, నాయకులు సిరిల్ లారెన్స్, మానస మధు, పసునూరి మనోహర్, ఇప్ప శ్రీకాంత్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, బుర్ర బాబురావు,బిలాల్, విజయ్, శ్రీను,దువ్వ రాజు అధికారులు ఆర్డీవో రమేష్ రాథోడ్, తహసిల్దార్ బావ్‌సింగ్, ఆర్‌అండ్‌బి ఈఈ సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ నయీంనగర్

జిల్లాలోని ప్రతి దళిత కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన దళితులందరికీ పంచాలని కేవీపీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి మంద సంపత్ అన్నారు. కేవీపీఎస్ హనుమకొండ జిల్లాముఖ్య నాయకుల సమావేశం జిల్లా కార్యాలయం రాంనగర్‌లో గురువారం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మంద సంపత్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వివిధ సంక్షేమ పథకాలు డైరీఫాం, వాహనాలు, భూమి లేనటువంటి నిరుపేదలకు మూడెకరాల ప్రభుత్వ భూమి, పారిశ్రామిక రుణాలు, బ్యాంకు లింకేజీ లేనటువంటి రుణాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వాలని, విదేశీ విద్యా నిధి అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా రుణం మంజూరుచేయాలని, కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు 2020 నుండి ప్రోత్సాహకాలు అందించడం లేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడం వలన వారికి ప్రోత్సాహకాలు అందక వందలాదిమంది కులాంతర వివాహితులకు అటు తల్లిదండ్రుల ఆదరణ కరువై, ఇటు ప్రభుత్వాలు ఆదుకోకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కులాంతర వివాహితులకు నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేస్తున్నటువంటి ప్రభుత్వాలు ఎన్నికల తరువాత వాటిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రెక్కల కష్టం మీద ఆధారపడి బ్రతికే దళితులు ఆర్థికంగా వెనుకబడి సామాజిక అణిచివేతకు గురవుతున్నారని, విద్య,వైద్యం ఖరీదైన నేటికాలంలో వారు సంపాదించిన దాంట్లో సగంవాటికే ఖర్చవుతుందని, దీనికి తోడు పెరిగిన నిత్యావసరాల ధరలతో దినదిన గండంగా బ్రతుకుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దళితుల అభివృద్ధి కోసం బడ్జెట్ విడుదల చేసి ఎస్సీకార్పొరేషన్ ద్వారా అన్నిరకాల రుణాలు, ప్రతి దళిత కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో రాబోయేకాలంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దళితుల అభివృద్ధి కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహాయ కార్యదర్శి మూడుసు నారాయణ, మంద మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్‌అవైలబుల్ స్కీం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- కలెక్టర్‌ను కలిసి విన్నవించిన పాఠశాలల యాజమాన్యాలు



నవతెలంగాణ-నక్కలగుట్ట

హనుమకొండ జిల్లా బెస్ట్ అవైలబుల్ స్కీమ్ క్రింద గుర్తింపు పొందిన ప్రైవేట్ సంస్థల విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల చేయాలని ఉత్తమ పాఠశాల సంఘం నాయకులు, కోశాధికారి ఏ.మార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఈకే మధుబాబు, సలహాదారులు నాగార్జున రెడ్డిలు కలెక్టర్‌ను కోరారు. మూడేళ్లుగా 100 శాతం ట్రెజరీల వద్ద బిల్లులు పెండింగ్‌లోఉన్నాయని వెంటనే నిధుల విడుదల చేయాలని కోరుతూ గురువారం హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ మూడేళ్ల నుండి విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా ట్రెజరీ వద్దనే బిల్లుపెండింగ్‌లో పెట్టారని పరిస్థితి ఇలాగే ఉంటే విద్యార్థుల విద్య, ఇతర కార్యకలాపాలలో మేము వారిని ఎలా సంతృప్తి పరచలేక పోతున్నామన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారిజ్ఞానాన్ని, విజ్ఞతను పెంపొందించడానికి పాఠశాలస్థాయియే కీలకమని, అకడమిక్ క్యాలెండర్ సజావుగా నడపడానికి రోజువారీ ఖర్చుల కోసం పిల్లల సకాలంలో అవసరాలను తీర్చడానికి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేయాన్నారు. కానీ ఇప్పటి వరకు 2022-23, 2023-24, 2024-25 విద్యా సంవత్సరం స్కాలర్‌షిప్స్ ఇప్పటివరకు విడుదల చేయక పోవడంతో తాము తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మొత్తాన్ని త్వరలో విడుదల చేయకపోతే, యాజమాన్యాలు ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఈనెల 25లోపు నిధులను విడుదల చేయవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. లేకుంటే ప్రతిరోజూ విద్యార్థులకు మెస్ అందించడానికి మేము మరిన్ని ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. మా అభ్యర్థనను సానుభూతితో పరిగణలోకి తీసుకుని వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.

విద్యుత్ వినియోగదారుల లోక్ అదాలత్

నవతెలంగాణ-దామెర

విద్యుత్ సమస్యలు ఉన్నచో వాటిని పరిష్కరించుకోవాలని ఏఈ గుర్రం రమేష్ తెలిపారు. దామెర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 8వ తేదీన శనివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ వినియోగదారుల సదస్సులోక్ అదాలత్ నిర్వహించబడుచున్నదని విద్యుత్ వినియోగదారులు ఏమైనా సమస్యలుఉన్నచో సబ్ డివిజన్ స్థాయిలోని దామెర, పరకాల, పరకాల టౌన్, నడి కూడా, శాయంపేట, ఆత్మకూరు మొదలైన మండలాల వినియోగదారులు ఓల్టేజీ హెచ్చుతగ్గులు విద్యుత్ పునరుద్ధరణ బిల్లింగ్ సమస్యలు కాలిన ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చుట, సర్విస్ పునరుద్ధరించుట కొత్త సర్వీస్ తీసుకొనుట సర్వీసుల రద్దుచేయుట గృహవాణిజ్య తదితర మొదలైన సమస్యలపై వివరించి పరిష్కరిసారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ వినియోగదారుల చైర్మన్ ఎన్‌వి వేణుగోపాలచారి, టెక్నికల్ మెంబర్ కే.రమేష్, మెంబర్ అఫ్ ఫైనాన్స్ ఆర్ చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ రామారావు, సూపర్డెంట్ ఇంజనీర్ వెంకటరమణ, డివిజన ఇంజనీర్లు సౌమ్యనాయక్, ఎ.విజయేందర్‌రెడ్డి, ఏఏఓ స్వాతి విద్యుత్ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

కారు బోల్తాపడి ఎస్ఐకి గాయాలు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామ శివారులో రోడ్డుపై గురువారం తెల్లవారుజామున టిప్పర్‌ను తప్పించబోయిన కారు అదుపుతప్పి బోల్తాపడింది. సంఘటనలో వరంగల్ జిల్లా మిల్స్‌కాలనీ ఎస్ఐ సురేష్‌కు స్వల్పగాయాలైనట్లు తెలిసింది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నుండి ముల్కనూర్ వైపు వెళుతున్న కారు టిప్పర్‌లారీని తప్పిస్తున్న క్రమంలో అదుపుతప్పి కారు పల్టీకొట్టి బోల్తా పడింది.

ప్రజా సంక్షేమమే 'నవతెలంగాణ' లక్ష్యం

- ధర్మసాగర్ తహసిల్దార్ సదానందం



నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రజా సంక్షేమమే 'నవతెలంగాణ' దినపత్రిక లక్ష్యంగా అనుదినం జనస్వరాన్ని అందిస్తుందని ధర్మసాగర్ తహసిల్దార్ సదానందం అన్నారు. గురు వారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో రిపోర్టర్ ఇసెంపల్లి రమేష్ ఆధ్వర్యంలో 'నవతెలంగాణ దినపత్రిక2025 క్యాలెండర్'ను తహసిల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్‌కుమార్, డిప్యూటీ తహసిల్దార్ సంతోష్ కుమార్ సంయుక్తంగా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా అనేక సమస్యలను పరిష్కరించే కార్మికపత్రికగా 'నవ తెలంగాణ ' ముందుంటుందన్నారు. 'నవతెలంగాణ' దినపత్రిక సీపీఐ(ఎం) అనేక ట్రేడ్ యూనియన్‌ల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపేందుకు ముందు వరుసలో ఉండే దినపత్రిక అన్నారు. కార్మికులు ఎదుర్కొనే ప్రతి సమస్యకు ముందు వరుసలో ఉండి వారికి న్యాయం జరిగే వరకు ప్రభుత్వం తన కర్తవ్యాలను గుర్తుచేసే విధంగా ప్రచురణలు ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీఎస్ గెజిటెడ్ అధ్యక్షులు బొడ్డు ప్రసాద్ ఏపీఎం సంపత్ కుమార్, యాకోబ్ భాష పేద సంఘాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ట్రైసిటీ ఆటోడ్రైవర్స్



నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ

కాజీపేట పట్టణ పరిధిలోని 47, 63వ డివిజన్ పరిధిలో గురువారం సంబంధిత అధికారులతో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పర్యటించిన సందర్భంగా పలుసమస్యలపై అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే నాయిని. ఈ సందర్భంగా బాపూజీనగర్ ట్రైసిటీ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు. యూనియన్ అధ్యక్షులు సిరిల్ లారెన్స్ మట్లాడుతూ ఎమ్మెల్యేకు ట్రై సిటి ఆటో డ్రైవర్స్ యునియాన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు అస్గర్, సిరిల్ లారెన్స్, సిలువేరు విజయభాస్కర్, ఇప్ప శ్రీకాంత్, తమ్మడి మానసమధు, భూషపాక శ్రీనివాస్, జెరూపొతులు వెంకటేశ్వర్లు, లిరుపతి శ్రీనివాస్, మాతంగిస్వామి, దార్లరాజకుమార్, బండారి రాజేందర్, బబ్లు, వాలిశెట్టి సాయి, దువ్వ రాజులూ, నీలం భానుచందర్, ఒగ్గుల భద్రయ్య ట్రైసిటీ ఆటోయూనియన్ నాయకులు కృష్ణంరాజు, ఎర్రరాజేష్, గొడుగు కేశవులు, నర్మెట మధుకర్, కట్కూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రారంభమైన సర్వే



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వంటి నాలుగు పథకాలు ఈనెల 26న ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం మండలంలోని హుసెన్పల్లి, జోగంపల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రజల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

రైతుల దీక్షకు సీనియర్ సిటిజన్స్ సంఘీభావం

నవతెలంగాణ-నయీంనగర్

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించాలని రైతు సంఘ నాయకుడు జగ్జీత్ దల్లేవాల్, రైతులు చేస్తున్న ఆమరణ దీక్షకు తెలంగాణా ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాలకుర్తి కృష్ణమూర్తి, తూపురాణి సీతారాం తమ సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రైతు సంఘం నాయకుడు జగ్జీత్‌దల్లేవాల్ చేస్తున్న నిరాహార దీక్షను విరమింపజేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. గతంలో రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాలను రద్దు చేసే వరకు పోరాటం చేసి విజయం సాధించిన సమయంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తామని నమ్మబలికి ఆ సంగతే మరిచిపోయిన ప్రధానమంత్రి దృష్టికి ఎన్నిసార్లు తెచ్చినా పట్టించుకోక పోవడంతో విధిలేని పరిస్థితిలో జగ్జీత్ దల్లేవాల్‌దీక్ష చేస్తున్నారని, దల్లేవాల్ ఆరోగ్యం క్షీణించిందని, మేధావులు క్రియాశీల సభ్యులు కూడావిరమింపజేయాలని విజ్ఞప్తి చేసినా మోదీ పట్టించుకోవడం లేదని దల్లేవాల్‌కు ఏదైనా జరిగితే నరేంద్రమోదీదే బాధ్యత అని ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సివస్తుందన్నారు. ఇప్పటికయినా చొరవ తీసుకొని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించి, ప్రకటన చేసి దీక్షను విరమింపజేయాలని కోరారు.

ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్

నవతెలంగాణ-దామెర



ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్‌లో జరిగే వేయిగొంతులు లక్ష డప్పులు ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ మాదిగ అన్నారు. మండలంలోని లాదేల్లాలో డప్పు ప్రదర్శనతో మాదిగలను జాగృతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మాదిగల ఏబీసీడీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సభలో వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాల్గొంటున్నారని మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుడు కేతిపాక రాజు,గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సంఘాల భారత్ మాదిగ, ఆకునూరి రాజ్‌కుమార్‌మాదిగ, నాయకుడు చింతం జేమ్స్, రవి మాదిగ,శేఖర్ మాదిగ, చింతం రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం జనవరి 17, 2025

గ్రామసభను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలన



నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలను అర్హులైన పేదలకు ఎంపిక చేయాలనే ఆదేశాల మేరకు గురువారం మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సభను భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ రైతు భరోసా, రేషన్ కార్డుల విచారణ క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు.ఈ సందర్భంగా రేషన్ కార్డుల పరిశీలన, రైతు భరోసా పథకం అమలును మహాముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ పరిశీలనలో పథకాల అమలు విధానం, లబ్దిదారుల సమస్యలు, అధికారుల నుంచి వచ్చిన నివేదికలను పరిశీలించి, తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ

నవతెలంగాణ-గోవిందరావుపేట



సీపీఐ(ఎం) పస్రా గ్రామశాఖ కార్యదర్శి మంచోజు బ్రహ్మాచారి తండ్రి నరసింహచారి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. గురువారం సీపీఐ(ఎం) గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మాచారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మాచారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ మండల కమిటీ సభ్యుడు కడారి నాగరాజు కందుల రాజేశ్వరి, జిట్టబోయిన రమేష్, గందు రాంబాబు, పాశికంటి గణేష్, పాయం శారద తదితరులు పాల్గొన్నారు.



బ్లూకోల్డ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- సీఐ మల్లేష్

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

100 డయల్ విషయంలో బ్లూకోల్డ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చిట్యాల సీఐ మల్లేష్ అన్నారు. గురువారం మండల కేం ద్రంలోని స్థానిక పోలిస్‌స్టేషన్‌ను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు ఇచ్చారు. డయల్ 100కు సమాచారం అందుకున్న వెంటనే బ్లూకోల్డ్ సిబ్బంది ఆలస్యం చేయకుండా తొందరగా స్పందించాలన్నారు. వివిధ కేసుల్లో పెండింగ్ కేసుల గురించి ఆరా తీశారు. స్టేషన్ రికార్డులను, వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.



కాళేశ్వరంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరం లో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. లేతకరి రాజబాపు, నగునూరి రాజు, గగ్గురు దుర్గారాజ్, తూనూరి సంతోష్, సకినారపు సందీప్, రాయన్ ఖాన్, రెవెల్లి రాకేష్, గోరె నగేష్, కీర్తి శరత్ నార్ల గణేష్, మహబూబ్, అరిగేల సుమన్, దుగ్యాల రాము, శ్రవణ్ కుమార్,సయ్యద్ ముస్తకు అలీ,నాగేష్, గణేష్ నాయక్, సుబ్రహ్మణ్యస్వామి, శివ ఠాకూర్, రంజిత్, సుంకరి సుమన్ తదితర 21మంది రక్తదానం చేశారు. రక్త దానం చేసివారికి ప్రశంశ పత్రాలు అందించి, వైద్యా ధికారి డాక్టర్ సుస్మిత కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ అక్షయ్, డాక్టర్ హరిణి, ల్యాబ్ టెక్నీషియన్‌లు శ్రీకాంత్, సంధ్య, శ్రీను నర్సింగ్ ఆఫీసర్ సౌజన్య, కీర్తి, పీహెచ్ఎన్ నీరజ, హెల్త్ సూపర్‌వైజర్ సమ్మక్క, హెల్త్ అసిస్టెంట్ రాజర మణయ్య, ఆశకార్యకర్తలు శ్రీలత, సుశీల, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి ఎస్ఐ సాంబమూర్తి పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో గురువారం భూపాలపల్లి ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆయనను సాదరంగా ఆహ్వానించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు నాగరాజు సన్మానించి ఆశీర్వదించారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని నాచారం గ్రామపంచాయతీలో ఇటీవల నూతన కార్యద ర్శిగా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ రాజ్‌ను గురువారం నాచారం కాంగ్రెస్ పా ర్టీ నాయకుడు తీర్థాల సంతోష్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ నాగేంద్రబాబు, బండ రమేష్, జి రాజు, బండారి క్రాంతికుమార్, కాసాని మహేందర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎస్సైకి కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల నూతన ఎస్ఐగా సుధాకర్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం ఆధ్వర్యంలో మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, వీవర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, మాజీ సర్పం చ్ స్వామిరావు, మండల నాయకులు చిరంజీవి, సారయ్య పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ యూత్ అధ్యక్షులుగా ఎం నరేష్‌గౌడ్

నవతెలంగాణ-రేగొండ

ఇన్‌స్పైర్ యూత్ అధ్యక్షులుగా మాడగాని నరేష్‌గౌడ్ నియంమితులైనట్లు మాజీ అధ్యక్షులు తడక శ్రీకాంత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఇన్స్ పైర్ యూత్ నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా మాడగాని నరేష్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎంజాల శివ ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు మాడగాని నరేష్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఇకనుండి కూడా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఎంజాల అనిల్, మోటపోతుల నాగరాజు గౌడ్, గండి సుమన్, ఎంజాల బిక్షపతి, మాడగాని సురేష్, గండి నరేష్, మాడగాని విజయ్, బైరగాని రామకృష్ణ, మల్లెబోయిన శ్రీకాంత్, తాళ్లపల్లి రాజు, మడగని శివ, వెన్నల రాజు, తడక నవీన్, బొడ్డు రాము తది తరులు పాల్గొన్నారు.

అనుమతులు మంజూరు చేయాలి : భూపాలపల్లి ఎమ్మెల్యే

నవతెలంగాణ-భూపాలపల్లి

రహదారుల విస్తరణకు అవసరమైన అటవీ భూములకు అనుమతులు మంజూరు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ అనుమతులు మంజూరుపై అటవీ, జాతీయ రహదారులు, ఆర్ అండ్ పంచాయితి రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలో పలు గ్రామాలకు మంజూరైన రహదారుల విస్తరణ, నూతన రహదారులకు నిర్మాణాలకు అటవీ భూములు కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ అటవీశాఖ మార్గదర్శకాల ప్రకారం నియోజక వర్గంలో మంజూరైన రహదారులు విస్తరణ, నూతన రహదారుల నిర్మాణానికి అటవీశాఖ భూములు కేటాయింపు చేయాలని కోరారు. రహదారుల విస్తరణ ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, రహదారుల విస్తరణ



వల్ల అభివృద్ధితోపాటు ట్రాఫిక్ సమస్యలు సైతం తొలగిపోయి, ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతగానే దోహదపడుతాయని తెలిపారు. ప్రకృతిని రక్షించేతి అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ రహదారుల విస్తరణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిఎఫ్ఓ నవీంరెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, నేషనల్ హైవే ఈఈ మనోహర్, పంచాయతీరాజ్ ఈఈ వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో పెండింగ్ అన్ని అభివృ ద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎ మ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సూచించారు. గురు వారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఆర్ ఎస్ఈ, ఈఈ, డీఈ, ఏఈలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలల్లో రోడ్ల అభివృద్ధి పనులను ఎందుకు ప్రారంభించలేదని, అందుకు గల కారణాలను తెలుసుకుని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు గుత్తేదారులతో పనులను యుద్ధప్రాతిపదికన పనుల ను ప్రారంభించి నెల రోజుల



లోపు పూర్తి చేయించాలని కోరారు. కొన్ని గ్రామాలల్లో మహిళా సమైఖ్య భవనాలకు శం కుస్థాపన చేసి నెలలు గడుస్తున్నా, పనులు పూర్తి చేయకపో వడం పట్ల అధికారులపై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా కొన్ని చోట్ల ఇంకా జీపీ బిల్డింగ్స్ నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని, ఆ పనులను కూడా త్వరలోనే పూర్తి చేయాలని సూచించారు.

ప్రజలకు సాగు, తాగు నీటి అవసరాలు తీర్చాలి

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో రైతులకు సాగు, ప్రజలకు తాగు నీటి అవసరాలను తీర్చాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో పెండింగ్ ఉన్న అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు నిరంతరం సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు.



ఎక్కడైనా పనుల ప్రగతిలో ఆటంకాలు ఉంటే వాటి పరిష్కారానికి అవసరమైన ఎస్టిమేషన్లు సిద్ధం చేసి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరిచి రైతులకు భరోసా కల్పించడంలో ప్రజా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని తెలిపారు. ఎస్సారెస్పీ డీబీఎం - 38, 31, 16 కాలువలతో పాటు అన్ని సాగునీటి కాలువలల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలని అధికారులకు సూచించారు.

మినీ మేడారం జాతర ఏర్పాట్లు పూర్తి చేయాలి



- ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ -తాడ్వాయి

వచ్చే నెల ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరిగే మినీ మేడారం జాతరకు వచ్చే సందర్శకులకు కల్పించాల్సిన సౌకర్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం తాడ్వాయి మండలం మేడారంలో ఆయన ఆకస్మికంగా పర్యటించి క్యూలైన్, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. జన సందోహం అధికంగా ఉండే ప్రాంతాలైన చిలుకలగుట్ట శివరంసాగర్ చెరువు, ఆర్టీసీ బస్టాండ్, రెడ్డిగూడెం, ఊరట్టం, కన్నెపల్లి ప్రదేశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ప్రతిరోజు వేలాది మంది సందర్శకులు వనదేవతలను దర్శించుకుంటున్నారని అన్నారు. పారిశుధ్యం లోపించకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. ప్రజలు క్యూ లైన్ లో గద్దెల ప్రాంతానికి వెళ్తున్న సమయంలో తోపులాట జరగకుండా చూసుకోవాలని సూచించారు. అక్కడ తాగునీటి ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జంపన్న వాగు ప్రాంతంలో పుణ్య స్థానాలు ఆచరించిన అనంతరం మహిళలు దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని అన్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలన్నారు. అలాగే శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు ఎక్కువ మంది వచ్చే అవకాశం ఉందని, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి ఓంటేరు దేవరాజ్, ఎంపీడీఓ సుమన వాణి, పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, తదితరులు ఉన్నారు.

జాతరకు ఉచిత వైద్య సేవలు : డీఎంహెచ్ఓ గోపాలరావు

నవతెలంగాణ -తాడ్వాయి



వచ్చే నెల ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరుగు మినీ మేడారం జాత రకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఆరోగ్య సేవల గురించి హెల్త్ క్యాంప్ నిర్వహిం చి ఉచిత వైద్య సేవలు అదేవిధంగా కృషి చేస్తామని ములుగు డీఎంహెచ్ఓ గోపాల్‌రావు అన్నారు. గురువారం మేడారం వనదేవతలను దర్శించుకుని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు మేడారంలోని టీటీడీ కల్యాణ మండపాన్ని సందర్శించి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, ఇన్చార్జి డెమో సంపత్, డీఈఓ కిరణ్, హెల్త్ అసిస్టెంట్ చేల తిరుపతయ్య, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్త పథకాలు.. ముమ్మరంగా ఫీల్డ్ సర్వే

- కలెక్టర్ టిఎస్ దివాకర్ పరిశీలన

నవతెలంగాణ -తాడ్వాయి



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఉత్తమ పథకాలను ప్రవేశపెడుతున్న సందర్భంగా గురువారం మండలంలోని మేడారం, తాడ్వాయి, అంకంపల్లి, గం గారం గ్రామాలలో అధికారులు క్షేత్రస్థాయిలో ఇళ్లల్లోకి వెళ్లి ఫీల్డ్ సర్వే నిర్వహిస్తు న్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అనే సంక్షేమ పథకాలను పేద ప్రజలకు సద్వినియోగం అయ్యేలా ప్రభు త్వమే నేరుగా ప్రజల వద్దకు చేరుకొని ఇల్లు తిరిగి సర్వే నిర్వహించి లబ్ధిదారుల జాబితా తయారీ ప్రక్రియ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తాడ్వాయి మండల కేం ద్రంలో డిప్యూటీ తాసిల్దార్ సురేష్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి నల్లెల శ్రీధర్ అధికారులు మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సంద ర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఫీల్డ్ సర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను సూచించారు. సర్వే ద్వారా రైతులు పేద కుటుంబాలు ఇండ్లకు నోచుకోని పేదలు వంటి లబ్దిదా రులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభలు నిర్వహించి సర్వే ద్వారా సేకరించిన సమాచా రాన్ని డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. గ్రామ సభల సమయంలో ప్రజలు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసర్ ఓంటేరు దేవరాజ్, తాడ్వా యి, మేడారం, అంకంపల్లి, గంగారం గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్న రెవిన్యూ, వ్యవసాయశాఖ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు, నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు. గురువారం మండలం లోని పస్రా గ్రామ పంచాయితీ పరిధి నేతాజీగూడెం లో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.రైతు భరోసా సర్వే తీరును పరిశీలించి అభినందించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ జవహర్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి శ్వేత, జెఏబి సి అంజుమ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సందాని

నవతెలంగాణ-భూపాలపల్లి

రోడ్డుప్రమాదాలకు ముఖ్య కారణం మానవ తప్పిదాలని, వాహనదారులందరూ జాగ్రత్తలు పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం- 2025లో భాగంగా గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఓసి-2లో ఉద్యోగులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రోడ్డు నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఓవర్ స్పీడ్, ఓవర్ టేకింగ్, నెగ్లీజెన్సీ అండ్ రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించ పోవడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్లనే ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని స్పష్టంచేశారు. రోడ్డుపై నడిచే ప్రతి



వ్యక్తి ఇది ఒక సమిష్టి బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓసి -2 మేనేజర్ క్రిష్ణప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్స్ సుందర్‌లాల్, శ్రీనివాస్, ట్రాన్స్‌పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ రఫీ, సింగరేణి ఓసి-2 ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీలు ముమ్మరం

- సీసీ కెమెరా లతో నిత్యం నిఘా : ఎస్సై తాజుద్దీన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



మండల కేంద్రంలో గురువారం స్నిఫర్ డాగ్‌తో పోలీసులు ము మ్మరంగా తనిఖీలు చేపట్టారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీశ్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సీఐ అనుముల శ్రీనివాస్ ఆదేశాల మేరకు ముమ్మ రంగ సోదాలు చేపడుతున్నట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంమే లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు. పోలిస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్‌తో బస్టాం డు పరిసర ప్రాంతాలలో ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలు, ఆటోలు, కార్లు, ప్రతి వాహనంను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. ఈ డాగ్‌తో పేలుడు, డ్రగ్స్, గంజాయి పసిగట్టడంతోపాటు హత్య నేరాలు, దోపిడీలను సైతం గుర్తించే అవకాశం ఉందన్నారు. ప్రతిరోజు మండలంలో తనిఖీలు చేపడుతున్నామని, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. జిల్లాలో మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టా మన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి పదార్థాలు ఎక్కడైన వినియోగించిన, విక్రయించిన వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. 8712670090 సమాచారం ఇవ్వాలన్నారు.



డాక్టర్ల వివరాలు, ధరల పట్టిక డిస్ప్లే చేయాలి

- డీఎంహెచ్ఓ గోపాల్ రావు

నవతెలంగాణ - ములుగు

క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ లోని నిబంధనల ప్రకారం డాక్టర్ల వివరాలను, ధరల పట్టికను డిస్ప్లే చేయాలని డీఎంహెచ్ఓ గోపాల్‌రావు అన్నారు. ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతి, జిల్లా కీటకజనిత, టీబి నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, ఇన్‌చార్జి డెమో సంపత్, డీఈఓ కిరణ్ గురువారం పస్రా లోని జయ, శ్రీ చక్ర నర్సింగ్ హోమ్‌లను సందర్శించారు. అందులోని లాబ్స్, ఆపరేషన్ థియేటర్స్, వార్డ్స్, స్కానింగ్ మిషన్స్, రికార్డ్స్ పరిశీలించారు. బయోలాజికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ సర్టిఫికెట్లను కలిగి ఉండాలని సిబ్బందికి వివరించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయొద్దని, లేదంటే నర్సింగ్ హోమ్‌లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నర్సింగ్ హెూమ్‌లలో పనిచేసే డాక్టర్ల వివరాలు, పార మెడికల్ సిబ్బంది వివరాల సర్టిఫికెట్లు లేని నర్సింగ్ హెూమ్‌లకు, బయో వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్, ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్లు లేని జయా నర్సింగ్, శ్రీ చక్ర నర్సింగ్ హోమ్‌లకు షోకాజ్ నోటీసులు అందజేశారు. డెలివరీలను హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు. మలేరియా, చికెన్ గున్యా లాంటి కేసులు నిర్ధారణ అయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి సమాచారం అందించాలని తెలిపారు.

నాలుగు పథకాలపై సర్వే ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మండలవ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్టాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్‌కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మియాంగ్‌సింగ్ తెలిపారు. గురువారం మహదేవపూర్ బ్రాహ్మణపల్లి, అన్నారం గ్రామాలలో జరుగుతున్న రైతు భరోసా విచారణ ప్రక్రియను తనిఖీ చేసి వారు మాట్లాడారు. సర్వేకు ప్రజల సహకారం అందించాలని సూచించారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించారు. సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు తదితర వివరాలను పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ కృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ కా ర్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

బోర్లగూడెం, ముత్తారంలో....

బోర్లగూడెం, ముత్తారం గ్రామ పంచాయ తీలలో రైతు భరోసా, రేషన్ కార్డులపై అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ క్షేత్ర స్థాయి విచారణ, పరి శీలన చేశారు. రేషన్ కార్డుల పరిశీలన, రైతు భ రోసా పథకం అమలు, మహాముత్తారం మండల తహసీల్దార్ కార్యాలయంలో పలు కార్యాచరణ అమలుపై సమీక్ష నిర్వహించారు. అనంతరం మహదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ పం చాయతీలో పథకాల అమలు పరిస్థితులపై అవగాహన కల్పించారు. పథకాల అమలు విధానం, లబ్ది దారుల సమస్యలు,, అధికారుల నుంచి వచ్చిన నివే దికలను పరిశీలించి తగు సూచనలు చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ పాల్గొన్నారు.

వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి

- పాలకుర్తిలో సామాజిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ, ఆసుపత్రికి వచ్చే ప్రతిఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ వైద్యులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఓపి బ్లాక్ వివరాలను, రోగుల పేరు నమోదు రిజిస్టర్‌ను పరిశీలించి తనిఖీ చేశారు. వైద్యులు, వైద్యసిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన సిబ్బంది అందుబాటులో లేకపోవడం పట్ల మండిపడ్డారు. ఆసుపత్రికి రాని వైద్యులు, వైద్య సిబ్బంది పట్ల చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఓపిబ్లాక్ సేవలను మరింతగా పెంచాలన్నారు. రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. రోగులకు వైద్యులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సక్రమంగా రక్తనమూనా పరీక్షలు, తెమడ, తదితర పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అలసత్వం వహించిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆరోగ్య కేంద్రంలో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా? అని ఆరాతీశారు. పౌష్టికాహారాన్ని సేవించాలని, మందులు సరిగా వేసుకోవాలని, జబ్బుపడితే ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే ఆసుపత్రికి వచ్చి, సరైన టెస్టులు చేయించుకొని, రోగానికి తగిన చికిత్స తీసుకోవాలని రోగులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు, తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని



నవతెలంగాణ-జనగామ

క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ నెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు నేటి నుంచి ప్రారంభమైంది. అందులో భాగంగా గురువారం జనగామ పట్టణంలోని 31లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పర్యటించిసర్వేను పరిశీలించారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులను పలు విషయాలు అడిగి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటిలోపాలు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అలాగే కొత్త ఆహార భద్రత కార్డుల కోసం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ 30వార్డు అధ్యక్షులు మంతపురి ప్రకాష్, కార్యదర్శి జేరుపోతుల శ్యామ్, వార్డు అధికారి శ్రీధర్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తల మృతి తీరనిలోటు : ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

కార్యకర్తల మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన పులి ఆంజనేయులు, యార మల్లయ్య, బొగ్గరపు చిన్న రాములు, ముత్తా రంకు చెందిన శ్రీవోజు పిచ్చయ్య, మెండి అమతమ్మ, గ్యార కుమార్, అయ్యంగార్ పల్లి గ్రామానికి చెందిన గుండెబోయిన రాములు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కోసం కార్యకర్తలు కృషిచేశారని తెలిపారు. కార్యకర్తలు అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషిచేస్తామని, కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామిగౌడ్, గోనె మైసిరెడ్డి, పాలకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి,జలగం కుమార్, మొలుగూరి యాకయ్య గౌడ్, గడ్డం యాక సోమయ్య, గోనేకార్తీక్, నలమాస రమేష్‌గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, లావుడియా భాస్కర్‌నాయక్, భూమరంగయ్య, చిలువేరు సంపత్, ముస్కు సుధాకర్, ముస్కు మహేందర్, గోనె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండలం రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడుగు శ్రీనివాస్, పెద్ద బావి తండా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ వాంకుడోత్ లాలూ నాయక్ రామన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బాకీ కొండయ్య మొండ్రాయికి చెందిన నాయకులు బాలేముల, ఉప్పలయ్య ప్రమాదవశాత్తు కాలు విరగగా వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. మచ్చ సాయిలు దౌపాటి కొండయ్య దౌపాటి యాదమ్మ అకాల మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, నాయకులు అందే యాకయ్య, ధరావత్ రాజేష్ నాయక్, దూది మేట్ల యాకన్న, డైరెక్టర్లు దేశగానీ నాగరాజు, బత్తుల వెంకన్న, గిరిగానీ క్రాంతి, వలబోజు రమేష్ పాల్గొన్నారు.

యాహత్‌షావలి దర్గాలో గంధం మహోత్సవం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని బండనాగరం దర్గా పంచాయతీ పరిధిలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో ప్రధానమైన గంధోత్సవంను గురువారం సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. బాబా ఇంటి నుంచి తీసుకొచ్చినగంధాన్ని గ్రామంలోని దర్గా వద్ద ఉంచారు. అంతకంటే ముందు అత్యంత పవిత్రంగా మేళతాళాలతో బాబా ఇంటి నుండి దర్గా వరకు తీసుకొచ్చారు. దర్గా బాబా ఇంటి నుంచి తీసుకొచ్చిన గంధాన్ని ముస్లిం మతపెద్దలు, ముజావర్ల సమక్షంలో దర్గాలో ఉంచిన గంధంలో కలిపి పూజలు నిర్వహించారు. అనంతరం గంధాన్ని దర్గా ప్రధాన వీధుల్లో ఊరేగించారు.

ఈ గంధాన్ని అందుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఎగబడ్డారు. గంధోత్సవంలో దేవనూరిలింగం,శ్రీకాంత్, శ్రీను, రాజేందర్, స్వామి, అన్వర్, యాకుబ్, ఖౌసేఫ్ మరియు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణకు, కాంగ్రెస్ పార్టీకి కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జయపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డిలు మాట్లాడుతూ ఎంపీగా, కేంద్ర మంత్రిగా అత్యుత్తమ సేవలు అందించడంలో జైపాల్ రెడ్డి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాకస్వామయ్య, జిల్లా నాయకులు నలమాస రమేష్ గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, మణెమ్మ శ్రీను, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో కురుమలకు సముచిత స్థానం కల్పిస్తాం



- ప్రజల్లో ఉంటే రాజకీయ అవకాశాలు వాటంతట అవే వస్తాయి
- దేవాదుల ఎత్తిపోతల ద్వారా ప్రతీ ఎకరాకు సాగునీరు
- 15 రోజుల్లో లింగాలఘన్‌పూర్ చెరువు మత్తడి పోయిస్తా
- రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-లింగాలఘణపురం

స్థానిక సంస్థల్లో కురుమలకు సముచిత స్థానం కల్పిస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కురుమసంఘం 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలు కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్, దొడ్డి కొమురయ్య విగ్రహాలకు పూల మాలలు నివాళులు అర్పించి క్యాలెండర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కురుమ కులస్తులు చాలా సౌమ్యులని రాజకీయాలకు అతీతంగా కురుమ కులస్తులు ఏకతాటిపై ఉండడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. కురుమ కులం అభివృద్ధి విషయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వెల్లడించారు. కురుమ కులంలో ఇద్దరు ఆణిముత్యాలు ఉన్నారు. వారిలో ఒకరు దొడ్డి కొమురయ్య ఇంకొకరు చుక్క సత్తయ్య. వారిని జనగామ జిల్లా ఎప్పటికి మర్చిపోదన్నారు. వారి పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా కోటి రూపాయలతో భవన నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. లింగాలఘణపురం మండలంలో అవసరమున్న గ్రామాల్లో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని తెలిపారు. ఈనెల 26నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా అందిం చడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల ఆధారంగా కురుమ కులస్తులకు సమూచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయంగా ఎదగాలన్న , అవకాశాలు రావాలన్న ప్రజల మధ్యలో ఉండాలి, అన్ని కులాలను కలుపుకొని పోవాలని సూచించారు. స్టేషన్‌ఘన్‌పూర్, ఆలేరు నియోజకవర్గాలు వర్షాపాతం తక్కువగా ఉండే నియోజకవర్గాలని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు లేకపోతే స్టేషన్ ఘన్‌పూర్ ఎడారిగామారేదన్నారు.దేవాదుల ద్వారా నియోజకవర్గంలో 7 రిజర్వాయర్లు నిర్మించుకున్నామని వాటి ద్వారా భూగర్భ జలాలు పెరిగి కాలువల ద్వారా, బావుల ద్వారా, బోర్ల ద్వారా పంటలు సాగు చేసుకోగలుగుతున్నామని పేర్కొన్నారు. ఈ యాసంగికి గోదావరి జలాలు అందించాలని గత నాలుగు నెలల నుండి నీటి పారుదల శాఖ అధికారులతో, కాంట్రాక్టర్లతో అనేక సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాని వివరించారు. లింగాల ఘనపూర్ మండలంలోని ప్రతీ ఎకరానికి నీరు అందించేందుకు కాలువలు మారమ్మత్తు చేపట్టినట్లు తెలిపారు. మరో 15రోజులలో లింగాల ఘనపూర్ మండల చెరువు మత్తడి పోయిస్తానని హామీ ఇచ్చారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఎన్ని ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలను ఆపడం లేదని అన్నారు. 6నెలల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయబోతున్నారని తెలిపారు. ఈ నెల 26నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా అందించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు బండ చంద్రమౌళి, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు బర్ల కుమార్, కొమురవెల్లి మాజీ చైర్మన్ సంపత్, మాజీ సర్పంచి లు మల్లేశం, విజయభాస్కర్, జిల్లా నాయకులు బాబు, మల్లారెడ్డి, శేఖర్, రాములు, మల్లేశం, శ్రీనివాస్, యాదగిరి, సిద్దులు, వీరస్వామి, మండల, గ్రామ స్థాయి నాయకులు, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలి







- వివరాల గుర్తింపుకు క్షేత్రస్థాయిలో సందర్శించాలి
- గ్రామసభల నాటికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్

నవతెలంగాణ-పాలకుర్తి

సంక్షేమ పథకాల లబ్ధికోసం ప్రజలు చేసుకున్న దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు. గురువారం మండలంలోని లక్ష్మీనారాయణ పురం, పాలకుర్తి గ్రామాల్లో దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని సందర్శించి తనిఖీ చేశారు. దరఖాస్తు దారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు పొందుపరిచిన వివరాలను క్షేత్రస్థాయిలో సందర్శించి గుర్తించాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించేందుకు వచ్చే బందాలకు లబ్ధిదారులు సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులందరికీ తెల్ల రేషన్ కార్డులు, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, గ్రామసభలనాటికి దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. సంక్షేమపథకాల దరఖాస్తులను పరిశీలించేందుకు గ్రామాల వారీగా రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో పాటు వివిధ శాఖల అధికారులు సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సాగుకుయోగ్యంలేని భూములను దరఖాస్తు పరిశీలనలో గుర్తించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ కూలీల డాటా ఉపాధి హామీ సిబ్బంది వద్ద అందుబాటులో ఉంటుందని, వాటి ఆధారంగానే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన వ్యవసాయ కూలీ పేదలకు అందుతుందని తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

తెల్ల రేషన్‌కార్డులకు 7 ఎకరాల మెట్ట, మూడు ఎకరాల తరి ఉంటేనే అర్హులని తెలిపారు. ఈనెల 16 నుండి 20 వరకు దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించాలని, పరిశీలన కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఈనెల 20 నుండి 24 వరకు జరిగే గ్రామసభల నాటికి దరఖాస్తుల పరిశీలనను పూర్తి చేసి లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతు భరోసా లో కోళ్ల ఫామ్‌లు, వెంచర్లు, రైస్ మిల్లులు, గుట్టలతో పాటు సాగుకు యోగ్యంలేని భూములను తొలగించాలని పరిశీలన బందాలను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారిణి వసంత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమాన్ నాయక్, వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఉపసంచాలకులు అజ్మీర పరశురాంనాయక్, తహసిల్దార్ పి శ్రీనివాస్, ఎంపీడీవో ఎ.రాములు, డిటి వేణుగోపాల్‌రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ కె సంధ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగుల ప్రశాంతి, ఎంపిఓ రవీందర్, మండల వ్యవసాయ శాఖ అధికారి శరత్ చంద్ర, ఎంహెచ్ఓ అశోక్‌రెడ్డి, ఏఎన్‌టీ వేణుకుమార్, ఆర్ ఐ రాకేష్, పంచాయతీ కార్యదర్శులు వెంకటాచారి, రేణుక లతోపాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

లింగాలఘణపురం : నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకముల సర్వే లను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా సర్వేయర్ లను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు నూతన రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకములపై జరుగుచున్న సర్వేను జనగామ జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు.సర్వేనుపారదర్శకంగా నిర్వహించి అర్హులను ఎంపిక చేయవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమములో స్టేషన్ ఘన్‌పూర్ ఆర్‌డీఓ కె.గోపిరాం, తహశీల్దార్ పి.రవీందర్, ఎంపిడిఓ జి.జలంధర్‌రెడ్డి, పంచాయతి కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఆర్ఐ కిశోర్, ఏఈవోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ

జనగామలో ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్పాస్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు సహకరించాలి అని సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. జనగామ: జనగామ లో బాణాపురం ఇందిరమ్మ కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం ఏవో మల్సూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)జనగామ పట్టణకార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్ష నిర్వహించిన కార్యక్రమంలో మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి బాణాపురం ఇందిరమ్మ కాలనీ, ఏసీరెడ్డినగర్, డబల్ బెడ్ రూమ్‌కాలనీ, మూడవవిడత ఇందిరమ్మ కాలనీ, ఎల్లముల,పెంబర్తి, సిద్దంకి, పెదరాంచెర్ల, చౌదర్‌పల్లి, శ్రీనివాసపురం, పోచన్న పేట కలుపుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రహదారికి కలుస్తూ బీటీరోడ్డు ఉందన్నారు. పసరమడ్ల గ్రామం స్టేజి నుంచి ఎన్‌హెచ్ 163 హైదరాబాద్ టు వరంగల్ బైపాస్ రోడ్డు నిర్మిస్తున్నారని తెలిపారు. ఈ నిర్మాణంలో భాగంగా కడుతున్న రోడ్డుపై బాణాపురం దగ్గర అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోవడం ఈ గ్రామాలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయన్నారు.బైపాస్ రోడ్డు నిర్మించకపోతే వాహనాలపై వెళ్లే ప్రజలకు కలుగుతాయన్నారు. ఇప్పటికైనా సివిల్ ఇంజనీర్లు, కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే లు చొరవ తీసుకొని అండర్ ప్రాస్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే ఆ దారి మీదుగా వెళ్లే ఆయా గ్రామాల ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, పోతుకునూరి ఉపేందర్, బోడ నరేందర్, బిట్ల గణేష్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, పందిళ్ల కళ్యాణి, బూడిది ప్రశాంత్, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, నాయకులు ధర్మ బిక్షం, ధరావత్ మహేందర్, పుతుకూనూరి కనుక చారి, బండ సౌందర్య, బూడిద అంజమ్మ, శివరాత్రి రాజు, చీర శీను, మేడ ఆనందం, కంటి ఆంజనేయులు, బొల్లం దయాసాగర్, చింతల బాబు, గంగారవేణి మల్లేష్ రాజ్, రేణుక, భవాని, లక్ష్మి, సుజాత, సుధాకర్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే ప్రక్రియ బాధ్యతాయుతంగా చేపట్టాలి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

సర్వే ప్రక్రియను అధికారులు బాధ్యతాయుతంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. గురువారం మం డలంలోని విశ్వనాథపూర్, స్టేషన్‌ఘనపూర్, రఘునాథపల్లి మండలం కుర్చపల్లితో పాటుగా పలు గ్రామాల్లో సర్వే ప్రక్రియసరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో లబ్ధిదారుల ఎంపికకు కసరత్తు ప్రారంభమైందని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి పూర్తివివరాలను సేకరించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు సత్యం, శ్రీకాంత్, పంచాయితీ కార్యదర్శిలు బి.మధు, అశోక్, అనురాధ, లింగయ్య, భవాని, ఏఈఓ ఈశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రావుల సత్యనారాయణ ఇటీవలే జరిగిన ప్రమాదంలో గాయపడడంతో గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సత్యనారాయణ ను పరామర్శించారు. ఆ రోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వావిలాల గ్రామానికి చెందిన అన పర్తి వీరస్వామి కుమార్తె వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వ దించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధక్షుడు పాము శ్రీనివాస్, నాయకులు నల్లపు అశోక్, మహంకాళి శ్రీను, ఉత్తపు సతీష్, గోనె మహేందర్, పెద్దల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సభకు తరలిరావాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఈ నెల 20నన హనుమకొండలో భారీ స్థాయిలో నిర్వహించబోతున్న వేల గొంతులు - లక్షల డప్పుల సన్నాహక మహా ప్రదర్శనకు ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి వేలాది డప్పులతో విజయవంతం చేయలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ ఆధ్వర్యంలో, డప్పుల ప్రదర్శన నిర్వహించారు.

మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-నర్మెట్ట

అనారోగ్య సమస్యలతో మృతిచెందిన పలువురు కూకట్ల కొమురమ్మ బోమ్మెర లక్ష్మయ్య,గడ్డం వెంకటయ్యల కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహరెడ్డి గురువారం పరామర్శించారు. అనంతరం 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కళ్యాణం మురళి, జిల్లా సహాయ కార్యదర్శి వాలబోజు శ్రీనివాస్ మహిళా అధ్యక్షురాలు దేవుల పల్లి భాగ్యలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు కోన్నే తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, పులి రేణుకా,పల్లే ప్రభుదాస్, అన్నా దాస్, నాగరాజు, యూత్ ఉపాధ్యక్షుడు గొట్టే రాజశేఖర్, శివరాత్రి మహేష్,కోన్నే ఆంజనేయులు, సీనియర్ నాయకులు కోన్నే బిక్షపతి,సంగి మల్లేశం,పులి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
మహబూబాబాద్
5
శుక్రవారం జనవరి 17, 2024
www.navatelangana.com

యువత వ్యసనలకు అలవాటు పడొద్దు

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ

నవతెలంగాణ-కురవి/డోర్నకల్

గొల్లచర్ల గ్రామంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా క్రీడోత్సవాలు నిర్వహించారు. గురువారం విజేతలకు బహుమతుల ప్రదానం కార్యక్రమం నిర్వహించగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ హాజరై మాట్లాడారు. పోటీల్లో అభ్యుదయ పాటలు ఎంచుకోవడం అభినందనీ యమని, యువతీ, యువకులు చదువుల్లో, ఆటల్లో ముందు ఉండాలని సూచించారు. వ్యవస్థ మార్పు కోసం యువత పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడుగు వెంకట్, పగిడిపాల వెంకటేశ్వర్లు, గంధసిరి శ్రీనివాస్,మేకపోతుల శ్రీనివాస్, గంధసిరి ఉపేందర్, నిమ్మలగొట్టు నాగభూషణం, దార్ల వీరన్న కొడవండ్ల సైదులు, నరిగ ఓదేశ, పెంటిక వెంకట్రాములు, దార్ల గురువయ్య, గంధసిరి జ్యోతిబస్, పగిడిపల్లి మధు, మోటపోతుల ఓ దేశ, పగిడిపల్లి ఉప్పలయ్య, కొడవండ్ల యాదగిరి, చెట్టుపల్లి ఉప్పయ్య, పగిడిపల్లి నాగేష్, గొల్లచర్ల యూత్ కమిటీ సభ్యులు కొడవండ్ల ఉదయ్,భీమనబోయిన రాకేష్, దగ్గుల సందీప్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రశాంతంగా మున్సిపల్ సర్వసభ్య సమావేశం

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ చివరి సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగిందని మున్సిపల్ చైర్మన్ మంగలపల్లి రామచంద్రయ్య అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, కమిషనర్ పి. శాంతికుమార్ ఆధ్వర్యంలో పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 56 అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. గత సమావేశంలోని టేబుల్ అంశములతో సహా సభ్యులకు వినిపించడం జరిగిందని అన్నారు. 56అంశాలను ఏకగ్రీవంగా తీర్మానించనైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తునమ్ రోజా, సంగీత రవి, పేర్ల యమునా జంప, సునీత జైసింగ్, నర్కుటీ గజానంద్, చకి లేలా అలివేలు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల అనిల్ మాధవి, కోఆప్షన్లు గుండాల ఏకాంత నరసయ్య, కుర్ర కవిత శ్రీనివాస్, మహమ్మద్ జలీల్, జలగం శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



ఈజీఎస్ కార్యాలయ అటెండర్ మృతి

నవతెలంగాణ-మరిపెడ

మండల కేంద్రంలోని ఈజీఎస్ కార్యాలయ అటెండర్ మందుల ఉమా(45) చికిత్స పొందుతూ గురువారం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో మృతి చెందారు. కార్యాలయ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండలం కుక్కల రాజారం గ్రామానికి చెందిన దళిత మహిళ మందుల ఉమా 20ఏండ్ల క్రితం బతుకుదెరువు కోసం (బంగ్లా)కు చేరింది. 2011 నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయలో సహాయఅటెండర్‌గా విధులు నిర్వహిస్తుంది. మూడు నెలల క్రితం లంగ్స్ ప్రాబ్లంతో హాస్పిటల్‌లో చేరిన ఆమె చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఆమె మృతి పట్ల ఈజీఎస్ సిబ్బంది బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మొబైల్ వ్యాన్ ద్వారా హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు

నవతెలంగాణ కేసముద్రం రూరల్

మండల కేంద్రంలోని అంగడి సంతలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో వరంగల్ డాప్కు సమన్వయంతో మొబైల్ వ్యాన్ ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వించినట్టు సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్ తెలిపారు. ఎయిడ్స్‌పై ప్రజలకు ఉన్న అపోహను తొలగించేందుకు అనేక రకాలుగా అవగాహన కార్య క్రమాలు చేపడుతున్నామని, అంటువ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ మొబైల్ వ్యాన్ ద్వారా 63నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు.కార్యక్రమంలో కుమారస్వామి, నాగేందర్‌బాబు, అవుట్ రిచ్ వర్కర్లు వెంకన్న, రమాదేవి సిబ్బంది సరోజన, చిట్టెమ్మ జ్యోతి, యాకుబ్ పాల్గొన్నారు.



కొత్త పింఛన్లు అమలు చేయాలి

ప్లకార్డులతో నిరసన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కొత్త పెన్షన్ల కోసం అర్హులైన వారు నెలల తరబడి ఎదురు చూస్తున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్ ఇవ్వాలని కోరుతూ గురువారం ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మహబూ బాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ అనేక మంది కొత్త పెన్షన్స్ నిమిత్తం దరఖాస్తు చేసుకొని ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం కొత్త పెన్షన్స్ ఇస్తుందని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని, కాలం గడుస్తున్నా గాని రాష్ట్ర ప్రభుత్వం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తేవడంలో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్స్ ఇవ్వాలని, లేనియెడల వారందరిని కలుపుకొని గ్రామగ్రామాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎసల్ల ఐలయ్య, రాజబోయిన యాకస్వామి, ఏర యాకయ్య కంకల ఉప్పలయ్య రాజబోయిన వెంకన్న, కంచ రాములు,ఎంసిపిఐయు నాయకులు బొల్లోజు రామ్మోహనచారి, ధారావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలు అధైర్యపడొద్దు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పెద్దవంగర

కార్యకర్తలు అధైర్యపడొద్దని, ఆపదలో వారికి అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ శివకుమార్, బొమ్మెర బోయిన సోమన్న ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందారు. విషయం తెలు సుకున్న ఆయన గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. కార్య కర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలకొండ కృష్ణమూర్తిశర్మ, మండల సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, రాసాల సమ్మయ్య, బెల్లంకొండ సోమనర్సయ్య, కోట అశోక్, కమ్మగాని అశోక్, బొమ్మెరబోయిన కొమురయ్య తదితరులు ఉన్నారు.



నేడు హెల్మెట్స్ పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో హెల్మెట్స్ పంపిణీ చేస్తున్నట్టు ఆ సంస్థ మండల అధ్యక్షుడు కాసోజు సాయినాథ్‌చార్యులు తెలిపారు.

పోలీస్ క్రీడలకు మైదానం సిద్ధం

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈ నెల 21,22,23 తేదీల్లో జిల్లా పోలీస్ శాఖ క్రీడోత్సవాల (పోలీస్ డ్యూటీ మీట్) నిర్వాహణకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇప్పటికే పోలీస్ క్రీడమైదానం సిద్ధమైందని వ క్రీడోత్సవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాద ్కేకను తెలిపారు. గురువారం ఆయన క్రీడామైదానాన్ని పరిశీ లించారు. క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా క్రికెట్బా కబడ్డీ వాలీబాల్ టెన్నికాయిట్ కోర్టులు సిద్ధం చేసినట్లు తెలిపారు. పరుగుపందెం కోసం ప్రత్యేకంగా ట్రాక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైజెంప్, లాంగ్‌జంప్, షాట్‌ఫూట్, జావెలిన్ త్రో వంటి అనేక క్రీడాంశాల నిర్వాహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పోలీస్ శాఖ క్రీడోత్సవాలు నిర్వహించడం ద్వారా జిల్లా పోలీసు యంత్రాంగంలో నూతన ఉత్తేజాన్ని ఉత్సాహాన్ని ఉన్నట్లు తెలిపారు.



'గాంధీ పార్కు' ఆత్మఘోష

ఉద్యమ వేదిక కనుమరుగు
పోరాటాల పునాది పై వ్యాపారం
పార్కులో కూరగాయల మార్కెట్
పచ్చదనం కనిపించదు.. ఆహ్లాదం అనిపించదు
గత ప్రభుత్వ పాపం.. ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం
ప్రజాపార్కులో వ్యాపారం ఎలా ?
కూరగాయల మార్కెట్ కాళీ చేసేది ఎప్పుడో ?





నవతెలంగాణ-మహబూబాబాద్

స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరి పోసిన గడ్డ.. తెలంగాణ సాయుధ పోరాట ప్రచారానికి అదొక అడ్డా.. తెలంగాణ సాధనకు గజ్జె కట్టిన మట్టి.. మానుకోట జిల్లా ఏర్పాటుకు సమర శంఖం పూరించిన వేదిక. ప్రజా పోరాటాలు పుట్టిన నేల.. ప్రజా ఉద్యమాల సభాస్థలి.. ఆ గడ్డపై నుంచి ఎంతోమంది ఎమ్మె ల్యేలు ఎంపీలు మంత్రులుగా ఎదిగారు. ఆ మట్టి తొక్కని ప్రజా సంఘం లేదు. సభ పెట్టని రాజకీయ పార్టీ లేదు. ప్రజా వేదిక. .ప్రజా పోరాటం... ప్రజా ఉద్యమాల.. గడ్డ అంటే గుర్తుకు వచ్చేది మానుకోటలోని గాంధీ పార్క్...

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మహబూబాబాద్ జిల్లా నడిబొడ్డునున్న గ్రామ కంఠం భూములు 5ఎకరాలను గాంధీ పార్క్‌గా నిర్మించారు. రైల్వే స్టేషన్ పక్కనే అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఈ స్థలం ఉండేది. ఈ స్థలంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గాంధీ పార్క్‌గా నామకరణం చేశారు. 7దశాబ్దాలుగా 5 ఎకరాల స్థలంలో చుట్టూ కాంపౌండ్‌తో వేదికగా ఉండేది. గాంధీ పార్క్ స్థలంలో ఎన్నో సభలు, సమావేశాలు ప్రజా పోరాటాలు ఉద్యమాల వేదికలు నిర్వహించారు. ఎన్నో సమస్యలకు ప్రజలకు ఈ వేదిక పరిష్కారం చూపింది. కరుడుగట్టిన నిరంకుశ రాజకీయ ప్రభుత్వాలను ఈ వేదిక ప్రశ్నించింది. కార్పొరేషన్ శక్తులను బహుళ జాతి కంపెనీలను నిలదీసింది. ప్రపంచ గమనాన్ని ఈ వేదిక చర్చించింది. ఈ పార్కు అన్ని వర్గాల ప్రజలకు రాజకీయ పార్టీలకు ప్రజాసంఘాలకు వేదికగా ఉండేది. కానీ, గత ప్రభుత్వంలో మానుకోట పట్టణంలో ఉన్న కూరగాయల మార్కెట్‌లో రూ.5కోట్లతో బహుళ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అక్కడ ఉన్న కూరగాయల వ్యాపారులు తాత్కాలికంగా వ్యాపార నిర్వహించుకోవడం కోసం ఆ పక్కనే ఉన్న గాంధీ పార్క్ స్థలాన్ని కేటాయించారు. నేటికి మూడేండ్లు గడిచాయి. కూరగాయల మార్కెట్ భవన నిర్మాణం పూర్తయి అధునాతన కూరగాయలు మార్కెట్ భవనం అందుబాటులోకి వచ్చింది. అందుకనుగుణంగా గాంధీ పార్క్‌లో ఉన్న కూరగాయల మార్కెట్ వ్యాపారులను ఖాళీ చేయించి కొత్తగా నిర్మించిన భవనంలోకి మార్చాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న గాంధీ పార్కు స్థలం అన్ని విధాల అనుకూలంగా ఉండడంతో తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా జరుగుతుండడంతో ఆ వ్యాపారాలు కొత్త భవనంలోకి వెళ్లడానికి అంగీకరించడం లేదు. కొత్త భవనంలో అన్ని సౌకర్యాలు కల్పించి వ్యాపారులను పంపడంలో ప్రస్తుత ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో అటు కూరగాయల మార్కెట్ భవనాలు శిథిలమై పోతుండగా సభలు సమావేశాల వేదిక అయిన గాంధీ పార్కు అన్యాక్రాంతమైపోతోంది. అదొక వ్యాపార స్థలంగా మారుతున్న దుస్థితి నెలకొంది. తాత్కాలికంగా 6నెలల కోసం ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ మూడేండ్లుగా మార్చకుండా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. తక్షణం గాంధీ పార్క్‌లో ఉన్న పొరగాల మార్కెట్‌ను కొత్త భవన్‌లోకి మార్చి దాన్ని ప్రజా పోరాటాల వేదికగా నిలపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వినియోగంలోకి తీసుకు రావాలి



ప్రజా పోరాటాల వేదిక ఉద్యమాల గడ్డ గాంధీ పార్కులు ప్రజాపోరాటలకు అంకితం చేయాలి. ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలి. మానుకోట పట్టణంలో ఉన్న ఏకైక స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలి. అదొక రాజకీయ వేదికగా ఏర్పాటు చేయాలి ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే గాంధీ పార్క్ ను వినియోగంలోకి తీసుకురావాలి.

సాదుల శ్రీనివాస్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ మహబూబాబాద్

సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పెరుమాండ్ల జగన్నాథం భవనంలో సాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్యనాయకులు పార్టీ రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో బిజెపి రాజకీయ స్వార్థం, అధికార దాహం కోసం దేశ ప్రజలను ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచుతూ అధికారం చేపడుతూ ప్రజలను గత 11ఏండ్లుగా దేశంలో స్వార్ధ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. రాబోయే కాలంలో బీజేపీకి మతోన్మాద రాజకీయానికి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణిగంటి రాజన్న ఆకుల రాజు పట్టణ కార్యదర్శి సీతారాం నాయక్ నుండి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ప్రజ్ఞా పాఠశాలలో గురువారం 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఆరు నుంచి పదో తరగతి వరకు చదివిన విద్యార్థులు 27ఏళ్ల తర్వాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగ క్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావో ద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.ఈ సదర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఒక దివ్యాంగుడు తనకు ట్రై సైకిల్ కావాలని అడగగానే పూర్వ విద్యార్థినీ విద్యార్థులు గంట్ల సజితారెడ్డి, శోభారాణి, సురేందర్‌రెడ్డి, సరిత, వెన్నె సరిత, హమీద్ కలిసి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లు ఉపేందర్‌రెడ్డి, రాంరెడ్డి, నాగార్జున, రేపాల యాదయ్య, రాచకొండ రామచంద్రయ్య, ప్రతాప్‌సింగ్, కుడితి ఉపేందర్‌రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సాయన్న

నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న,జాటోత్ బిక్షపతి డిమాండ్ చేశారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ గురువారం డివిజన్ కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా వారు మాటాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, పెట్టిన పెట్టుబడి తిరిగి రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు రైతులకు అందజేస్తామని చెప్పి పదేపదే మోసం చేస్తున్నాయి తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదని దుయ్యపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములకు పట్టాలు రాక భూమిపై ఎలాంటి హక్కు లేక బ్యాంకులో రుణాలు తీసుకోకుండా అనేక అవస్థలు పడుతున్నారని, ఆ భూములకు పట్టా పాస్ పుస్తకాల కోసం పాలక ప్రభుత్వంపై రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను ఉపసంహరించుకునేలా పోరాడిన ఘనత అఖిలభారత రైతుకూలీ సంఘందే అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని గొప్పలు చెప్పి రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బోనస్ అని ఆశ చూపి ఓట్లు దండుకొని గద్దెనెక్కి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యిచూపారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కష్ణ, సురేష్, యుగేందర్, నరసింహులు, మల్లేష్, వెంకటయ్య, ఐలయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఉపకారవేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు సహకార సంస్థలు ధార్మిక లేదా ఇతర ట్రస్టులలో పని చేయుచున్న కార్మికుల పిల్లలు,కార్మికులకు వివిధ కోర్సులలో 2023-24 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులయిన వారికి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనముల కొరకు దరఖాస్తులు కోరబడుచున్నవని జిల్లా కార్మిక శాఖ అధికారి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారములు సంబంధిత, సహాయ కార్మిక కమిషనర్ వారి కార్యాలయములలో పొందవచ్చునని, పూర్తిచేసిన దరఖాస్తులు 15-02-2025లోపూ సంబంధిత కార్మిక శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఎంపిక అయిన అభ్యర్థులకు ఉపకారవేతనాలను సంబంధిత సహాయ కమీషనర్లు మేడే నాటికి లబ్దిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

వృత్తికే వన్నెతెచ్చిన ఉపాధ్యాయుడు 'సుంకరి'

వెంకటేశ్వర్లు దంపతులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఉత్తమ ఉపాధ్యాయుడు సుంకరి వెంకటేశ్వర్లు అని మున్నూరు కాపు పటేల్ అసోసియేషన్ నాయకులు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రామరాజు అన్నారు. పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడికి సుంకరి వెంకటేశ్వర్లుకు మానుకోట మున్నూరుకాపు పటేల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆత్మీయ సన్మానం నిర్వహించారు. సంఘ జిల్లా బాద్యులు పిట్టల రామారావు పటేల్, శంతన్ రామరాజుతో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు నాయకులు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా తన ఉపాధ్యాయ వృత్తిలో వేలాదిమందికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి సుంకరి వెంకటేశ్వర్లు పటేల్ అని అన్నారు. సమాజాన్ని తీర్చిదిద్ది అభివృద్ధికి అద్దంపట్టే ఉపాధ్యాయ వృత్తి గొప్పదన్నారు. వెంకటేశ్వర్లు జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నా ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో కొనసాగించాడని కొనియాడారు. తన ఉద్యోగ ప్రయాణంలో అందరి ప్రశంసలు అందుకున్న వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తికే కాకుండా మున్నూరుకాపు సమాజానికే గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు పిట్టల చంద్రశేఖర్ పటేల్, బోళ్ల జగ్గయ్య పటేల్, రావిశెట్టి చంద్రశేఖర్‌పటేల్, బొల్లు రాముపటేల్, గౌని యాకన్నపటేల్, వేణుపటేల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తాం

వికలాంగులు, వితంతువులకు ప్రాధాన్యతే ప్రభుత్వ లక్ష్యం
మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్
మోడల్ హౌజ్‌కు శంకుస్థాపన

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు చేరవేస్తామని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వికలాంగులు, వితంతువులకు, ఇంటి స్థలం ఉన్న వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణంలో గురువారం ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పైలాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒకసారి మాట ఇస్తే తప్పదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ప్రతిపల్లె ప్రతి గూడెం గ్రామానికి చేరవేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి సంవత్సరానికి 3500చొప్పున వస్తాయన్నారు. పార్టీలకతీతంగా కేటాయింపులు జరుగు తాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే రూ.5లక్షల్లో ఇంటి బేస్మెంట్ నిర్మాణం పూర్తికాగానే రూ.1లక్ష, గోడలు కాగానే రూ.1లక్ష, స్లాబ్ సమయంలో రూ.2లక్షలు, వర్క్ పూర్తి కాగానే మరో రూ.1లక్ష చెల్లించనున్నట్లు తెలిపారు. రైతు భరోసా, భూమిలేని నిరుపేదల కోసం రూ.12,000 తదితర పథకాలు ఈ నెల 26నుంచి ప్రారంభ మవుతాయన్నారు. ఇప్పటికే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజా ప్రభుత్వంగా ప్రజల హృదయాల్లో నిలుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో ఎవరైనా ప్రలోభాలకు పాల్పడితే డయల్ యువర్ ఎమ్మెల్యే 83284 73007 ఫోన్ నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవరెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, తహసిల్దార్ కోడిచింతల రాజు, ఎంపీడీవో బాలరాజు, హౌసింగ్ డీఈ రాజయ్య, ఎంపీఓ యాస్మిన్, ఎంపీఓ పద్మ ఏపీఎం వరదయ్య, ఏఈలు బి జగదీష్, ఎస్‌కే లాల్ సాహెబ్ పాల్గొన్నారు.



పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని, అవి ప్రజలకు అందుతున్నాయా లేదా అని అధికారులు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్, ఆదేశించారు. గురువారం డోర్నకల్ నియోజకవర్గంలోని దంతాలపల్లి, నరసింహులపేట, చిన్నగూడూరు మండలల్లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. దంతాలపల్లి మండలం ఆగపేట, గున్నపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సంబంధిత ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిస్థానిక వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు క్యాంప్‌లు నిర్వహించాలన్నారు, సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా జనవరి 26 నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సిద్ధం కావాలన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత జిల్లా స్థాయి అధికారులు ఉన్నారు.

చిన్నగూడూరు : జనవరి 26 నుండి ప్రారంభం కానున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులకు సూచించారు. గురువారం చిన్న గూడూర్ మండల కేంద్రంతో పాటు గుండం రాజుపల్లి గ్రామంలో పర్యటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలుకు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఈపర్యటనలో కలెక్టర్ వెంట ఎంపీడీవో రామారావు, ఎంపీవో రజిని, ఆర్ఐ వెంకన్న, సంబంధిత అధికారులు ఉన్నారు.



క్రీడాకారులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన క్రీడాకారులకు సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు మాట్లాడుతూ బయ్యా పిచ్చయ్య మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఉమ్మడి సూర్యాపేట జిల్లా ముక్కుడుదేవులపల్లిలో క్రీడలు నిర్వహించారని తెలిపారు. ముక్కుడు దేవులపల్లిలో జరిగిన క్యారం పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతిని మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన భయ్యా పిచ్చయ్య, బోడపట్ల శివ తరుణ్ అందుకున్నారు. రెండో బహుమతినిఅదే గ్రామానికి చెందిన బోడపట్ల సాయికిరణ్ రేణుక అందుకున్నారన్నారు.కబడ్డీలో రెండో బహుమతిని గుండెపూడి క్రీడాకారులు కైవసం చేసుకున్నారు. క్యారం ఫస్ట్ ప్రైజ్ రూ.5000, కబడ్డీలో ఫస్ట్ ప్రైజ్ రూ.15000లు, కబడ్డీలో సెకండ్ ప్రైజ్ రూ.13000లు, కబడ్డీలో 2వ బహుమతి, గుండెపూడికి చెందిన టీమ్ బోడపట్ల సాయికిరణ్, గడ్డం రేణు, బ్యాచ్ క్యారం తృతీయ ప్రైజ్ బోడపట్ల సాయికిరణ్. గడ్డం రేణు గెలుపొందినట్లు తెలిపారు.





కొత్త రేషన్ కార్డుల కోసం ఇంటింటా సర్వే

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

కొత్త రేషన్‌కార్డులను అర్హులైన లబ్ధిదారులకుఅందించేందుకు సర్వే చేపడుతున్నట్లు ఎంపీఓ కుమార్, కార్యదర్శి రమాదేవి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పలువార్డుల్లో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు దారుల ఇళ్లకు వెళ్లి వారి వివరాలను సేకరించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాలను అందించడానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు సర్వేలను చేపట్టిందన్నారు. ప్రజాపాలన, కుల గణన సమయంలో కొత్త రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే అనంతరం గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసి అర్హులైన వారి వివరాలను నోటీసుబోర్డుపై తెలుపుతామన్నారు. ఆ సమయంలో ఏదైనా అభ్యంతరాలు తెలపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జీపీ సిబ్బంది వెంకన్న, ఈజీఎస్ సిబ్బంది సాంబశివరావు పాల్గొన్నారు.



ఎడ్లపల్లిలో క్రికెట్ టోర్నీ

విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో సంక్రాంతి, కనుమ పండుగ పురస్కరించుకుని మహంకాళీ ఎలాక్ట్రోనిక్స్ బత్తుల రామకృష్ణ? ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నీ గురువారం నిర్వహించారు ఈ పోటీల్లో ఇరువురు జట్లు పాల్గొనగా గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ.2వేలు,రాజ్ కుమార్ టీమ్, ద్వితీయ బహుమతి రూ.1000 బన్నీ టీం గెలుపొందారు. బ్యాడ్మింటన్ ప్రథమ బహుమతి రూ. 2వేలు,రాజ్ కుమార్, క్రాంతి టీమ్ ద్వితీయ బహుమతి రూ.1000 రాకేష్, ప్రశాంత్ విజేతలుగా నిలిచారు.

అధైర్య పడొద్దు : కాంగ్రెస్ నాయకుడు సంతోష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకుడు తిర్తల సంతోష్ అన్నారు. మండలంలో నాచారం గ్రామపంచాయతీ పరిధి తాడ్వాయి గ్రామంలో ఓర్సు రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం గ్రామశాఖ మాజీ అధ్యక్షులు తీర్తల సంతోష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సతీష్‌గౌడ్ పరామర్శ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలం దుబ్యాల గామనికి చెందిన బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి యేసు రత్నం గురువారం మృతిచెందాడు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గ్రామశాఖ అధ్యక్షులు భిక్కినేని సంపత్‌రావు, మండల నాయలు పోలుదాసరి రాజేశం, బిక్కినేని సరోతంరావు, రామస్వామి, మాజీ ఎంపీటీసీలు బిక్కినేని సంపత్‌రావు, సంగీ రవి, నాయకులు వంగ కుమారస్వామి, చిలుక మల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలం లోని చెల్పూర్ గ్రామ రెండవ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్ తమ్ముడు జెన్కో కార్మికుడు మానేటి నాగరాజు మృతిచెందాడు. గురువారం మాజీ ఎంపీపీ కావటి రజిత, సొసైటీ వైస్ చైర్మన్ రవీందర్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

19న నగరంపల్లిలో వైద్య శిబిరం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామంలో ఈనెల 19న ఆదివారం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు. నగరంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి సింగరేణి పరిసర గ్రామాల ప్రజలు హాజరై ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని తెలిపారు

బీఎస్పీ పరామర్శ

నవతెలంగాణ- టేకుమట్ల

మండలం దుబ్యాల గ్రామంలో బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ సంగి రవి తండ్రి రత్నం అనారోగ్యంతో మరణించాడు. బాధిత కుటుంబ సభ్యులను సంగి రవిని గురువారం బీఎస్పీ నేతలు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్, జిల్లా ఇన్‌చార్జి దూడపాక సుమన్, మారేపెల్లి మల్లేష్, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి సంగి రవివర్మ బీఎస్పీ టేకుమట్ల మండల ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

కృత్రిమ అవయవాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు

పింగిలి నాగరాజు

నవతెలంగాణ -ములుగు

ఏదైనా ప్రమాదంలో కానీ, ఇతర కారణాల వాళ్ళ కానీ, ఒక కాలు కోల్పోయి నడవడానికి ఇబ్బంది పడుతున్న ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంత పేద, గిరిజన, దళిత, బహుజన వ్యక్తులకు ఉచితముగా కృత్రిమ కాలు లేదా కృత్రిమ పాదం అమర్చుటకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పింగిలి నాగరాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాకు చెందిన అర్హులైన పేద, బహుజన, దళిత, గిరిజనలు తమ పేరు, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు ఫోటో, నిలబడి కాళ్ళు కనబడేలా ఉన్న తమ పూర్తి ఫోటో, మీ ఇంటి ఫోటోలని వాట్సాప్ ద్వారా 94409 73217 నెంబర్‌కి పంపాలని అన్నారు.

పీసీడబ్ల్యూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోన పోలిస్ స్టేషన్ ఆవరణలో గురువారం ఎస్సై సుధాకం పీసిడబ్ల్యూ క్యాలెండర్ 2025 ఆవిష్కరించడం జరిగింది . అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ముందుకు దూసుకెళ్తోందని, అలాంటి మీడియాను గుర్తించాలని ప్రతి ఒక్క సమస్యను ప్రజలకు చేరవేస్తున్న పీసిడబ్ల్యూ న్యూస్ విలేకరి సతీష్‌ని అభినందించారు మీడియా రంగంలో ప్రతి సమస్య పట్ల స్పందించి ప్రజలకు సమాచారం అందేలా చేయాలని చెప్పారు.

ఘనంగా అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో 2005- 06 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు గురువారం మండల కేంద్రంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 19 సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి గతానుభవాల్ని నెమరు వేసుకున్నారు. భవిష్యత్తులో ఒకరికి ఒకరు అండదండగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూటి రవి, ఉపాధ్యాయులు పోతర్ల సతీష్,బండ్ల రాజు,రహమద్ పాషా,బొమ్మ కోమల, సంజీవ్, పూర్వ విద్యార్థులు బొల్లం బిక్షపతి, తోట కిరణ్, దాసరి కిరణ్, చింతిరెడ్డి రామకృష్ణారెడ్డి, పల్లె నాగరాజు, పీరాల అశోక్, ఈరగోని తిరుపతి, పీరాల సతీష్,అన్న సతీష్,సోమ మమత,పోశాల మౌనిక, ఓరుగంటి మౌనిక, వైనాల నాగరాణి, జినుక రోజ తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాపుల సిండికేట్ అరికట్టాలి

డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండల కేంద్రంలోని వైన్ షాపుల నిర్వాహకుల సిండికేట్‌ను అరికట్టాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొగ్గెల తిరుపతి డిమాండ్ చేశారు. గురువారం డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మద్యం షాపులను సందర్శించారు. అనంతరం తహసిల్దార్ శ్వేతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఎమ్మార్పీ ధర కంటే అధిక రేట్లకు అమ్ముతూ మందుబాబుల జేబులకు చిల్లు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్గా ఏర్పడి బెల్టు షాపులను ప్రోత్సహిస్తూ అధిక ధరలకు మద్యాన్ని అమ్ముతున్నారని అన్నారు. దీంతో బెల్టు షాపుల నిర్వాహకులు వాటిపై రేట్లు పెంచి అమ్ముతున్నారని, గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా



దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్, పసుల బన్నీ నవీన్, రాకేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

బోర్లగూడెం మండలం ప్రకటించాలి

మరో 3 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలి

మండలసాధన సమితి కన్వీనర్, కో కన్వీనర్ మాలోత్ నౌరాంనాయక్, అందె భాస్కరాచారి

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంను మండలంగా ప్రకటించాలని మండలసాధన సమితి కన్వీనర్, కో కన్వీనర్ మాలోత్ నౌరాంనాయక్, అందె భాస్కరాచారి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. గురువారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అత్యంత మారుమూల అటవి ప్రాంతం మైన బోర్లగూడెం, పరిసర ప్రాంతాలు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని అన్నారు. నాడు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ఒకటైన ఈ బోర్లగూడెం పరిసర గ్రామాలు అ న్ని రంగాల్లో వెనుకబడి పోయిందన్నారు. నూతన మండలం ఏర్పాటు చేసినట్లైతే ప్రభుత్వ పాలన ఈ ప్రాంత హరిజన, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు అందు బాటులోకి వస్తుందన్నారు. బోర్లగూడెం చుట్టుప్రక్కల 12 గ్రామపంచాయతీ లు, 15 శివారు గ్రామాలు, 4మండల ప్రాదేశిక నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. సుమారు 15 వేల ఓటర్లు కలిగి 8వేల కుటుంబాలతో 30వేల జనాభా ఉన్న ఈ ప్రాంతాన్ని మండలంగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలనా సౌలభ్యం కోసం నూతన మండలాలు ఏర్పాటు చేసినప్పటికీ బోర్లగూడెంను విస్మరించిందన్నారు. గత శాసన సభ ఎన్నికల ప్రచారంలో బోర్లగూడెం వచ్చిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఎంఎల్ఏ అభ్యర్థులు తాము గెలిస్తే బోర్లగూడెంను మంలం చేస్తామని హామీఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ భారీ మెజారిటీతో గెలుపొంది రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఆ పార్టీ లో స్థానిక ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కీలకమైన మంత్రి పదవి లో కొనసాగుతున్నారని, ఆయన ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తక్షణమే కొత్త మండలం ఏర్పాటు చేయించాలని కోరారు. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మండలం ఏర్పాటుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా మా ప్రాంతంలో ఒక్క హైస్కూల్, కాలేజీ ,ప్రభుత్వ వైద్యశాల, లేవని అన్నారు. 1983లో ఏర్పడిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు బోర్లగూడెంను మండలంగా ప్రకటించారని, అప్పటి అధికారులు నక్సల్స్‌ను బూచిగా చూపి మహాముత్తారం లోకార్యాలయాలు ఏర్పాటు చేసారని గుర్తు చేసారు. మహదేవపూర్‌లో ఏర్పాటు చేసిన సామాజిక ఆరోగ్యకేంద్రం,మాడా కార్యాలయాలు బోర్లగూడెం, కనుకునూరుకు చెందినవేనని ఆవేదన వ్యక్తంచేశారు. సరైన విద్యావకాశాలు లేక ఈ ప్రాంత పిల్లలు నేటికి దినసరి కూలీలుగా,వ్యసాయ కార్మీకులుగానే కాలం వెల్లదీస్తున్నారని వాపోయారు. బోర్లగూడెంకు నూతనంగా ఏర్పడిన జయశంకర్ జిల్లా కేంద్రం కు కేవలం 25 కిలోమీటర్లు ఉంటుందని, సింగారం, రెడ్డిపెల్లి, సింగంపెల్లి నుండి మహముత్తారం మండల కేంద్రంకు వెల్లాలంటే 30 కిలో మీటర్లు ఉంటుందని అన్నారు. అయినా రవాణా సౌకర్యం లేదన్నారు. భౌగోళిక పరిస్థితులు, పరిపాలన సౌలభ్యం, ప్రజా అవసరాలు,ఈ ప్రాంత అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని తక్షణమే బోర్లగూడెం కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేస్తూ కిష్టాపూర్, గాజరాంపల్లి, పోచంపల్లి తండాను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో కేవలం 4000 జనాభా ఉన్న పలిమెల మండలాన్ని అదేవిధంగా ఈ మధ్యకాలంలో ములుగు జిల్లా మల్లంపల్లి భూపాలపల్లి జిల్లా గోరుకొత్తపల్లి నూతన మండలాలు ఏర్పాటు చేశారని, అదే విధంగా బోర్ల గూడెం మండలంగా ప్రకటించాలని కోరారు.



అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

సీఐ రామచందర్ రావు

సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక- 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహాదేవపూర్ సీఐ రామచందర్‌రావు పిలుపునిచ్చారు. మహాదేవపూర్ పోలిస్ స్టేషన్‌లో గురు వారం యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2025 క్యాలెండర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించు కోవాలని అన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్య త అందరిపై ఉందన్నారు. ఆర్టీఐ యుఎఫ్ కాటారం డివిజన్ కన్వీనర్ చింతల కుమార్‌యాదవ్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత అధికారులు జవాబు దారితనం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ మండల కన్వీనర్ దొడ్డ అశోక్, జిల్లా కమిటీ సభ్యుడు ముక్కెర వెంకటస్వామిగౌడ్, సభ్యుడు గోగుల శ్రీనివాస్, కూరతోట కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



గట్టమ్మ తల్లి జాతరకు నిధులు కేటాయించాలి

ఆదివాసీ నాయకపోడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

నవతెలంగాణ - ములుగు

గట్టమ్మ తల్లి జాతరకు నిధులు కేటాయించాలని ఆదివాసీ నాయకుడు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్ కోరారు. గురువారం ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ చిత్రమిశ్రాకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్త సురేందర్ మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతరను పురస్కరించుకొని ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసి నాయకపోడు ఆచార సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన గట్టమ్మ తల్లి జాతర నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఫిబ్రవరిలో జరిగే మినీ గట్టమ్మ జాతరలో గిరిజన ఘట్టమ్మ దేవాలయానికి నిధులు కేటాయించాలని కోరారు. నెల రోజుల ముందే భక్తులు మినీ మేడారానికి పోటెత్తుతున్నారని అన్నారు శానిటేషన్‌కు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని కోరారు. మేడారం జాతర వారం ముందు శుద్ధి పండగ చేసి ఘట్టమ్మ తల్లికి రంగులు వేస్తున్నామని అన్నారు. పూజారులకు భవన నిర్మాణాలు భక్తులకు వేచి ఉండడానికి గట్టమ్మ సత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎదురు పిల్ల పండగకు గిరిజన అభివృది నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు ఘట్టమ్మ పూజారులు కొత్త సదయ్య ఆకుల మొగిలి కొత్త లక్ష్మయ్య కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమాచారమివ్వకుండానే పత్తి చేను ధ్వంసం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం, రాపల్లి కోట గ్రామాలకు చెందిన రైతుల పత్తి పంటను చిన్నకాలేశ్వరం కాంట్రాక్టర్ ఇరిగేషన్ అధికారులు రైతులకు సమాచారం ఇవ్వకుండానే కాలువ పనులు చేపట్టారు. చేతికి వచ్చిన పత్తి పంటను జేసీబీతో తీశారు. రైతులు ఎంత మొత్తుకున్నా వినలేదని రైతులు ఆరోపిస్తున్నారు. 2012లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నకాళేశ్వరం పనులు ప్రారంభించి భూసేకరణ చేసి కొంతమందికి డబ్బులు ఇచ్చి కొంతమంది ఇవ్వలేదు. దీంతో వారం రోజులు ఉండి మండలంలోని ఎల్కేశ్వరం గ్రామంలో ఇరిగేషన్ అధికారులు చిన్న కాలువ పనులు చేస్తుండగా రైతులు అడ్డుకుంటున్నారు. ఈక్రమంలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పత్తి పంటను నాశనం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారుల, కాంట్రాక్టర్లు వెంటనే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి, ఇకముందు రైతులకు సమాచారం ఇచ్చి పనులు చేయించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



మెగా రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తీన్మార్ మల్లన్న పుట్టిన రోజును పురస్కరించుకుని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తీన్మార్ టీమ్ ప్రెసిడెంట్ కౌటం రవి పటేల్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన రక్త శిబిరం,కంటి పరీక్షల కార్యక్రమం విజయవంతమైంది. 50 మందికి పైగా మల్లన్న అభిమానులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వందలాదిమంది ప్రజలు ఉచిత కంటి పరీక్షలు చేయించుకున్నారు.. ఈ కార్యక్ర మానికి తీన్మార్ టీమ్ స్టేట్ ప్రెసిడెంట్ రజిని కుమార్ ముఖ్య అతిథిగా హాజర య్యారు. జయశంకర్ జిల్లా తీన్మార్ మల్లన్న టీం సభ్యుల సహకారంతో విజయ వంతం చేసినట్టు రవి పటేల్ తెలిపారు.

పుట్ట మధు పరామర్శ



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఐత బాపురెడ్డి ఇటీవల మరణించాడు. గురువారం ఆయన దశ దిన కర్మ కార్య క్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని ఆయన చిత్రప టానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బీఆరఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-టేకుమట్ల

రాఘవరెడ్డి పేట జిల్లా పరిషత్ హై-స్కూల్ బ్యాచ్ 2010-2011 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఉపాధ్యాయులు దేవేందర్, ఇంద్రదేవీ, రఘుపతి, రవి,అటెండర్ రాజయ్య పాల్గొన్నారు విద్యార్థులు,వీణ, నిరోష, అర్చన, జయంతి మమత, శ్రావణి, కావ్య, శైలజ, లావణ్య, రజిత, పవన్ కళ్యాణ్, రాజు, కుమార్ ,హరీష్,సాయి నాగరాజు, వెంకటేష్, కొలుగురు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం నూతన ఎస్సైగా థామస్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం నూతన ఎస్సైగా థామస్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్చార్జి ఎస్ఐగా పనిచేసిన చక్రపాణి రామగుండం సీపీకి బదిలీ కాగా పలిమల ఎస్సైగా పనిచేసిన థామస్ రెడ్డిని జిల్లా ఎస్పీ కాళేశ్వరానికి బదిలీ చేశారు. గురువారం బాధ్యతలు చేపట్టిన థామస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తమ సమస్యలను నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి చెప్పుకోవాలని అన్నారు. మధ్యవర్తుల ద్వారా రాకూడదని పేర్కొన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలిస్‌స్టేషన్ పరిధిలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ థామస్‌రెడ్డి హెచ్చరించారు.

టేకుమట్ల నూతన ఎస్సైగా దాసరి సుధాకర్ బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల నూతన ఎస్సైగా దాసరి సుధాకర్ బాధ్యతలు చేపట్టారు బదిలీల్లో భాగంగా టేకుమట్ల ఎస్సైగా విధులు నిర్వహించిన గోగికారి ప్రసాద్ ఇటీవల బదిలీపై వెళ్లగా భూపాలపల్లి ఎస్సైగా పనిచేసిన దాసరి సుధాకర్ టేకుమట్ల ఎస్సైగా బదిలీ కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, అన్ని గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త


ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్



నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వం కొత్త మీసేవ సెంటర్లను ఏర్పాటు చేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారా న్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్‌లో నమోదు చేసుకోవాల్సిం దిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగు తోందని, నకిలీ వెబ్ సైట్‌ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్‌కి ఎలాంటి వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.

బీఆర్ఎస్ స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడిగా జాజ చంద్రం



నవతెలంగాణ -తాడ్వాయి

బీఆర్ఎస్ మండల స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యునిగా మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ జాజ చంద్రంను బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడి నాగజ్యోతి గురువారం నియమించింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించడమే లక్ష్యంగా అనుభవం ఉన్న సీనియర్ నాయకులు జాజ చంద్రంను కూడా తాడ్వాయి మండల సమన్వయ కమిటీ సభ్యునిగా నియమిస్తున్నట్టు బడే నాగజ్యోతి తెలిపారు. ఇది వరకే బీ ఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగల మల్లయ్య నేతృత్వంలో కొండూరి నరేష్, దిడ్డి మోహన్ రావు ,ఆర్ శ్రీనివాస్ రెడ్డి ,రాజమౌళి, జీడి బాబు, గోపనపల్లి కొమురయ్య, పాయం నర్సింగరావు సభ్యులుగా స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీని నియమించినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచే పార్టీ క్యాడర్ ను స్థానిక ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం జనవరి 17, 2025
www.navatelangana.com

రోడ్డు నియమాలు పాటించాలని గులాబీ పూలతో ప్రచారం

మానుకోట రవాణా శాఖ అధికారుల వినూత్న ప్రచారం



నవతెలంగాణ-మహబూబాబాద్

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని తొర్రూర్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు డిటిఓ జైపాల్‌రెడ్డి ఎంవీఐ సాయి చరణ్ ఎఎంవిఐ వెంకట్ రెడ్డి గులాబీ పూలు పంచడం ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడంపై అవగాహన కల్పించారు. వాహనదారులకు గులాబీ పూలు పంచడం ద్వారా చేతనం చేశారు. రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, జనవరి 1 నుండి 31వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని డిటిఓ జైపాల్‌రెడ్డి, సిఐ సర్వయ్య,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు అందించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొత్తపల్లి రవి, బిళ్లకంటి సూర్యం అన్నారు. జనవరి 19న మహబూబాబాద్‌లో జరుగు తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభల ప్రచారంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అడ్డా మీద కార్మికులను ఉద్దేశించి వారు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నామని గొప్పగా చెప్పుకోవటం కాదు, మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు ఎందుకు కాదని వారు ప్రశ్నించారు. పట్టణాలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడటానికి మురికి కాలువలు తీస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న మున్సిపల్ కార్మికుల వెతలు కష్టాలు తీరవా అని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మున్సిపాలిటీల నుండి జనవరి 19న జరిగే రాష్ట్ర మహాసభలకు ఎంపిక చేసిన ప్రతినిధులు రానున్నారని వారు తెలిపారు. ఈ మహాసభల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు ఉద్యమ కర్తవ్యాలను తీసుకోనున్నారని వారు ప్రకటించారు.అ నంతరం రాష్ట్ర 2వ మహాసభల పోస్టర్స్ ను ఆవిష్కరణ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో లిమ్మింజపల్లి వీరన్నతో పాటు వెంకన్న మధు సూరి సుభాష్ శ్రీను మహేందర్ లక్ష్మీ రాణి సుజాత, వెంకటమ్మ, సరిత పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాలి

తహశీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్

నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు అర్హులనే ఎంపిక చేయాలని తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే మండలంలోని బొమ్మకల్, కొరి పల్లి, అవుతాపురం గ్రామాల్లో గురువారం ప్రారంభమైంది. ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను అధికారులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అర్హులైన రైతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతు భరోసా జాబితాలో చేర్చాలని, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన నిరుపేదలకు కేటాయించేలా జాబితా సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయానికి ఆమోదయోగ్యం లేని భూములను గుర్తించాలన్నారు. రేషన్ కార్డుల కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ 16వ తేదీ నుంచి 20వ తేదీ లోగా ఎంపిక చేయాలన్నారు. 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి పథకాల పై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, ఏఈవో విశ్వశాంతి, కాంగ్రెస్ మండల నాయకులు తోటకూరి శ్రీనివాస్, పీఏ యాకయ్య పాల్గొన్నారు.

ఈ నెల 19న ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్ర

నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బయ్యారం

ఈ నెల 19న మానుకోటలో జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని మండల ఉద్యమకారుల ఫోరం గౌరవ అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు అడ్డుపడిన సీమాంధ్ర నాయకులని తెలంగాణ గడ్డమీద కాలు పెడితే మానుకోట రాళ్ల రుచి చూపించిన నాటి తెలంగాణ ఉద్యమకారులు అంతా ఐక్యంగా ఆత్మగౌరవం, సంక్షేమం కోసం మానుకోటకు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ నెల 19న అనంతరం వెంకటేశ్వరస్వామి దేవాలయం నుండి మానుకోటలోని అమరవీరుల స్థూపం వరకు పాదయాత్ర జరుగుతుందని, తెలంగాణ ఉద్యమ కారులు హాజరు కావాలని అన్నారు. 2001 నుండి 2014వరకు జరిగిన మలి దశ ఉద్యమంలో ఉద్యమ నాయకుడు కెసిఆర్, కోదండ రామ్, జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రం కోసం ధర్నాలు, రాస్తారోకోలు, రైలు రోకోలు, నిరసన దీక్షలు, సాగర హారం, మిలియన్ మార్చ్, వంటావార్పు, సకల జనుల సమ్మె వంటి కార్యాక్రమాలు చేసి ఆర్థికంగా, మానసికంగా ఉద్యమంలో నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ నాయకుడు అని చెప్పుకొని గద్దెనెక్కిన కెసిఆర్ పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించి ఉద్యమ కారుల్ని విస్మరించి ఉద్యమ ద్రోహులని అందలం ఎక్కించి తెలంగాణ ఉద్యమకారులను మోసం చేసాడని విమర్శించారు. 2023కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమ కారులకు 250 స్థలంతో పాటు డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఉద్యమకారులకి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేస్తామని, జార్ఖండ్ తరహాలో పెన్షన్ 25000వేలు ఇస్తామని చెప్పడం జరిగిందని, ఇచ్చిన హామీని అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, సహచర మంత్రిని కోరారు.

మండల నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ ఉద్యమకారుల మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా నాయిని శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా మీసాల వెంకటయ్య, అడిదెల వీరభద్రం,



ప్రధాన కార్యదర్శిగా వన్నం రామారావు, కార్యదర్శిగా కాడబోయిన వెంకన్న, కోశాధికారిగా కాసం ఉప్పల్‌రెడ్డి, గౌరవ సలహాదారులుగా తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

తొర్రూరు : ఈ నెల 19 జరగబోయే చలో మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తొర్రూర్ మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్యగౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ కొండ వెంకన్న, డివిజన్ అధ్యక్షులు ఆనాపురం వెంకన్నగౌడ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు గుర్దేటి మల్లయ్య, వాసిరెడ్డి నరసింహారెడ్డి, మన్యం వెంకన్న, ప్రతాపని లక్ష్మయ్య, కోదునూరి సుధాకర్, ఏర్పుల వెంకన్న, మంగళపెల్లి నాగరాజు, వంతం సురేందర్, పంజాల బుచ్చి రాములు, సుధాకర్ పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని ఉద్యమకారుల సంఘం మానుకోట జిల్లా అధ్యక్షులు మద్దసాని వెంకటేశ్వర్లు, జిల్లా కోఆర్డినేటర్ కొండ వెంకన్న కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకులు వాసిరెడ్డి నర్సింహ్మారెడ్డి, మండల ఉపాధ్యక్షులు,మన్యెం వెంకన్న, ప్రతాపని లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ,కోదునూరి సధాకర్, కార్యదర్శి వేర్పుల వెంకన్న, పైండ్ల వెంకటయ్య, కోశాధికారి మంగళపెల్లి నాగరాజు, ప్రచార కార్యదర్శి హుస్సేన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఏజెన్సీ గ్రామంలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ పర్యటన

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ఏజెన్సీ ఉట్లగ్రామం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ గురువారం పర్య టిస్తున్నారు. పలు సమస్యలను జాతీయ కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్లారు.గ్రామ పంచాయతీ భవనం స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మించేలా చూడాలని కోరారు. తదుపరి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పలు రికార్డులను పరిశీలించారు. తదుపరి గ్రామంలోని షెడ్యూల్ తెగల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బిజెపి నాయకులు చెల్పూరి వెంకన్న, వాంకుడోత్ మోతీలాల్ నాయక్, స్థానిక నాయకులు గిరిజనులు పాల్గొన్నారు.



క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

నూతన విధి విధానాలపై రైతు భరోసా అందించేందుకు రైతుల భూముల వివరాలను క్షేత్రస్థాయిలో సర్వే చేపడు తున్ననట్లు తహశీల్దారు రవీందర్ అన్నారు. రైతు భరోసా అమలు పై ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని బుద్దారం గ్రామ పంచాయతీలో గురువారం తహశీల్దారు రవీందర్ అధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో కలిసి రైతుల సర్వే భూముల వివరాల ప్రకారం క్షేత్రస్థాయిలో సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రైతు భరోసా అమలు చేయడానికి ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారం మండల వ్యాప్తంగా సర్వే చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సర్వే లో సర్వేయర్ జి.నంది లాల్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

జగన్నాథం జ్ఞాపకార్థంగా సాంస్కృతిక కార్యక్రమాలు

గాయత్రి గ్రానైట్ సౌజన్యంతో బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-నెల్లికుదురు

కామ్రేడ్ కీర్తిశేషులు పెరుమాండ్ల జగన్నాథం జ్ఞాపకార్థంగా 44ఏండ్లుగా నైనాల గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలను జగన్నాథం యూత్ ట్రస్ట్ చైర్మన్ పెరుమాండ్ల జగన్‌బాబు ఆధ్వర్యంలో గాయత్రి గ్రానైట్ వారి సౌజన్యంతో నిర్వహించినట్టు సీపీఐ(ఎం) మండల నాయకుడు పెరుమాండ్ల తిలక్‌బాబు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జగన్నాథం యూత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి గెలుపొందిన వారికి గురువారం బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మహబూబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవరెడ్డి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు, గ్రామ శాఖ కార్యదర్శి బాణాల యాకయ్య, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, సీపీఐ గ్రామ కమిటీ



కార్యదర్శి నారాయణ చిర్రా సత్యనారాయణ, హాజరై మాట్లాడారు. కామ్రేడ్ కీర్తిశేషులు పెరుమాండ్ల జగన్నాథం రజాకార్లకు భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు న్యాయం చేసేలా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. అలాంటి గొప్ప వ్యక్తి జ్ఞాపకార్థంగా 44ఏండ్లుగా సంక్రాంతి పరిధిలోని పురస్కరించుకొని మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కొత్త జ్యోష్ణ ప్రియా, తోట యాకయ్య పెరుమాండ్ల ఉపేందర్, ఆకుల ప్రవీణ్, తోట కిరణ్ ఎల్లయ్య రవికుమార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత దుర్గేష్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్ జన్మదిన వేడుకలను గురువారం మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, కమటం శ్రీనివాస్, లింగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గేశ్‌కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కేసముద్రం జాటోత్ హరీష్ నాయక్, ఏర్పుల కుమారస్వామి, పెద్దగోని రాము, రావుల వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.